ప్రతి అక్షరం ప్రజాహితం

RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -172 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 15 ఏప్రిల్ 2025

# అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

- ఎస్సీల ఆదాయం పెంచేదిశగా ప్రత్యేక చర్యలుదళితుడిని స్పీకర్ చేసిన ఘనత మాదే
- అమరావతికి ప్రతిష్టాత్మక వర్సిటీల రాక రెసిడెన్షియల్ స్కూళ్లల్లో మెరుగైన భోజనం
- పొన్నెకల్లులో అంబేద్కర్ జయంతి వేడుకల్లో సిఎం చంద్రబాబు





గుంటూరు,,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి:
అంబేద్కర్ విదేశీ విద్యా దీవెనను మళ్లీ ప్రారంభిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విదేశీ విద్యాదీవెన కోసం గతంలో రూ.467 కోట్లు ఖర్చు చేశాం. కానీ, వైకాపా హయాంలో కేవలం 437 మందికే అవకాశం కల్పించారు. ఎస్సీల ఆదాయం పెంచే దిశగా ప్రత్యేక కార్యక్రమాలు చేస్తున్నాం అని వివరించారు. గుంటూరు జిల్లా తాడికొండ మండలం పొన్నెకల్లులో ఆయన పర్యటించారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వేడుకల్లో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడారు. రాజ్యాంగంలో హక్కులను అంబేద్కర్ పొందుపరిచారు. దళితులకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఎస్సీ వర్గానికి చెందిన వ్యక్తిని లోక్‌సభ స్పీకర్‌గా చేసిన పార్టీ తెదేపా అని గుర్తు చేశారు.

మిగతా 2లో



## పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే...

# వారు ధ్వంసం చేస్తున్నారు

- హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూములపై ప్రధాని విమర్శలు
- వక్ఫ్ చట్టాన్ని దుర్వినియోగం చేసిన కాంగ్రెస్
- హిస్సార్ విమానాశ్రయం ప్రారంభంలో ప్రధాని మోడీ

చండీఘడ్,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి:::అడవులపై బుల్డోజర్లు నడిపించడంలో తెలంగాణ ప్రభుత్వం బిజీగా ఉందని ప్రధాని మోడీ ఘాటు విమర్శలు చేశారు. ప్రకృతిని ధ్వంసం చేస్తూ వన్యప్రాణులను చంపుతున్నారని ప్రధాని ఆరోపించారు. ఆరు గ్యారంటీల పేరుతో తెలంగాణ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ప్రధాని మోదీ మండిపడ్డారు. హర్యానా రాష్ట్రంలో హిసార్ ఎయిర్‌పోర్టుని ప్రధాని మోదీ ప్రారంభించారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన్ని స్మరించుకున్నారు. హైదరాబాద్ కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు.

మిగతా 2లో

## శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు



7లో



# భూ వివాదాలకు చెల్లు

- భూ వివాదాలు లేని తెలంగాణే మా లక్ష్యం
- గత సర్కార్ రెవెన్యూ సిబ్బందిని దొంగలుగా చూపింది
- చట్టాల్ని చుట్టంగా మార్చి వేల ఎకరాలు కొల్లగొట్టారు
- రైతులు అన్నం పెట్టి, గౌరవించేలా సమస్యల్ని తీర్చండి
- రెవెన్యూ సిబ్బందికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు
- నా జన్మ ధన్యమైంది: మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి:
తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత రెవెన్యూ చట్టాలను మార్చారని, ధరణి పీడకలగా మారిందని, అందుకే, రైతుల సమస్యలు పరిష్కరించే చుట్టంలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం నాలుగు మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని, తర్వాత ప్రతి జిల్లాలోని ఒక మండలంలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తామని తెలిపారు.

మిగతా 2లో

## మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు



- సిబిఐ, ఇడి విజ్ఞప్తి మేరకు అదుపులోకి తీసుకున్న అక్కడిపోలీసులు
- రూ.13,850 కోట్ల మేర పంజాబ్ నేషనల్‌బ్యాంక్‌ను మోసం చేసి విదేశాలకు పారిపోయిన ఛోక్సీ
- స్విట్జర్లాండ్‌కు పారిపోయేందుకు ప్రయత్నిస్తుండగా అరెస్టు

# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్దత

వర్గీకరణ అమలు చేస్తూ ఉత్తర్వులు

ఎన్నో ఏళ్ల పోరాటానికి చట్టబద్దత వచ్చింది

మంత్రులతో కలసి ఉత్తర్వులు ఇచ్చిన సిఎం రేవంత్



హైదరాబాద్,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి: :తెలంగాణ ప్రభుత్వం మరో కీలకమైన నిర్ణయం తీసుకుంది. రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం జరుగుతున్న ఉద్యమానికి ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలవనుందని ప్రభుత్వం పేర్కొంది.. ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం ప్రకారం, మొత్తం 56 ఎస్సీ కులాలను మూడు విభాగాలుగా వర్గీకరించింది. మూడు గ్రూపులుగా విభజన, రిజర్వేషన్ల కేటాయింపు వివరాలు ఇలా ఉన్నాయి. గ్రూప్‌-ఆ లో అత్యంత వెనుకబడిన కులాలకు 1 శాతం రిజర్వేషన్, గ్రూప్‌-ఇ లో మధ్యస్థ లబ్దిదారులకు 9 శాతం రిజర్వేషన్, గ్రూప్‌-ఈలో మెరుగైన స్థితిలో ఉన్న కులాలకు 5 శాతం రిజర్వేషన్ కల్పించారు. ఈ విధంగా మొత్తం 15 శాతం రిజర్వేషన్లను వర్గీకరించిన రూపంలోనే కొనసాగించనున్నారు. ఈ వర్గీకరణ సామాజిక న్యాయానికి, సమతా స్థాపనకు దోహదపడుతుందని ప్రభుత్వం అభిప్రాయపడుతోంది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ..మిగతాది 2లో...

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

- పశువులకు సరైన దాణా పెట్టలేదు
- దాణా పేరుతో 78 లక్షలు నొక్కేశారు
- టిటిడి ఇవో శ్యామల రావు ఆరోపణ



**తిరుపతి,**ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి: గత ప్రభుత్వ హయాంలో ... తిరుమల గోశాలలో గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారని టిటిడి ఈఓ శ్యామలారావు సంచలన ఆరోపణ చేశారు. సోమవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఈఓ మాట్లాడుతూ ... గత ప్రభుత్వ హయాంలో ఎస్వీ గోశాలలో అపరిశుభ్ర వాతావరణం తాండవించిందన్నారు. పురుగులు పట్టిన ఫీడ్ ను గోవులకు తాగించారనీ, కాలం చెల్లిన మందులను వినియోగించారనీ, వ్యాధి సోకిన గోవులను...మిగతా గోవులతో కలిపేశారనీ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో విజిలెన్స్ అధికారులను గోశాల లోపలికి కూడా అనుమతించలేదు అని చెప్పారు. గతంలో ఉన్న గోశాల డైరెక్టర్ హరినాథరెడ్డి టిటిడి విజిలెన్స్ ను గోశాలలోకి రానివ్వలేదని అన్నారు. అక్రమ బాగోతం బయటపడుతుందని హరినాథరెడ్డి విజిలెన్స్ ను అడ్డుకున్నారని చెప్పారు. భూమన కరుణాకర్ రెడ్డి ... గోదాణా సరఫరా చేసే కాంట్రాక్టర్ దగ్గర 78 లక్షల రూపాయల కమిషన్ నొక్కేశారు

మిగతా 2లో

## వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

పలు జిల్లాల్లో ముస్లింల ఆందోళన

కడప, నెల్లూరు, విజయనగరంలో ముస్లిం సంఘాల ఆధ్వర్యంలో ర్యాలీలు

సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా అభివర్ణిస్తూ ఉపసంహరించుకోవాలని డిమాండ్



కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన వక్ఫ్ చట్ట సవరణ బిల్లుపై దేశవ్యాప్తంగా వ్యక్తమవుతున్న వ్యతిరేకత తాజాగా ఆంధ్రప్రదేశ్‌కు విస్తరించింది. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో ముస్లిం సంఘాలు ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమాలు చేపట్టాయి.

మిగతా 4లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత

(మొదటి పేజి తరువాయి)

మూడు దశాబ్దాలుగా ఎస్సీ వర్గీకరణ కోసం సాగిన పోరాటానికి నేడు చట్టబద్ధత లభించింది. ఇది బడుగు, బలహీన వర్గాలకు న్యాయం జరగడంలో ముఖ్యమైన అడుగని అన్నారు. విద్య, ఉద్యోగ, రాజకీయాల్లో పేదలకు మెరుగైన అవకాశాల కల్పన కోసం ప్రభుత్వం చురుకుగా పనిచేస్తుందని తెలిపారు. అలాగే, ప్రభుత్వం చేపట్టిన పలు ప్రజాహిత పథకాలపై ఆయన వివరించారు. యంగ్ ఇండియా స్కూళ్ల ద్వారా నాణ్యమైన విద్య అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. రైతులు, రైతు కూలీలకు ఎకరాకు రూ.12 వేలు ఆర్థిక భరోసాగా అందిస్తున్నామని తెలిపారు. పేదల ఆత్మగౌరవ ప్రతీకగా ఇందిరమ్మ ఇళ్లు పథకాన్ని ప్రారంభించామని, భూమిపై హక్కుల కోసం భూభారతి పథకానికి శ్రీకారం చుట్టామని వివరించారు. ఈ నిర్ణయాలు తెలంగాణలోని ఎస్సీ వర్గాలకు సామాజిక, ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రగతిపథంలో ముందడుగు వేయడం అని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తో ముగియనున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తులు...

**జూన్ 2 నుండి ప్రారంభానికి సన్నహాలు..**

జూన్ 2 నుండి 9 వరకు యువ వికాసం పథకం అనుమతి పత్రాలను అన్ని నియోజకవర్గ,మండల కేంద్రాలలో పంపిణీ చేస్తామని ఈ పథకం ప్రకటించిన నాటి నుండి సాంక్షన్ లెటర్ ఇచ్చే వరకు క్యాలెండర్ ప్రకటించి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని రాజీవ్ యువ వికాసం ఎంచుకున్నా పథకానికి కనీసం 3 రోజుల నుండి వారం రోజుల పాటు శిక్షణ ఇచ్చి తర్వాత గ్రౌ0డింగ్ ప్రకీయ పూర్తి చేసేందు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేసినట్లు ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్ర మార్క గారు పేర్కొన్నారు

# మెహుల్ ఛోక్సీ బెల్జియంలో అరెస్టు

న్యూఢిల్లీ : వజ్రాల వ్యాపారి, పంజాబ్ నేషనల్ బ్యాంక్ ను రూ.13,850 కోట్ల మేరకు మోసంచేసి విదేశాలకు పారిపోయిన మెహుల్ ఛోక్సీని అరెస్ట్ చేసినట్లు బెల్జియం ధ్రువీకరించింది. మెహుల్ చోక్సీని తమకు అప్పగించాలన్న భారతదేశం అభ్యర్థనను ఆ ప్రభుత్వం పరిశీలిస్తోంది. 65 ఏళ్ల ఛోక్సీ 2018 జనవరి 2న మనదేశం నుంచి విదేశాలకు పరారయ్యాడు. అప్పటి నుంచి అతడిని విదేశాల్లో పట్టుకుని మన దేశానికి రప్పించేందుకు సీబీఐ, ఈడీ కృషిచేస్తున్నాయి. ఏ ప్రిల్ 12న ఛోక్సీని అరెస్ట్ చేశారు. ప్రస్తుతం తమదేశంలోనే నిర్బంధించినట్లు బెల్జియం న్యాయ శాఖ సోమవారం ప్రకటించింది. అంతకుమించి బెల్జియం వివరాలను ప్రకటించలేదు. మెహుల్ ఛోక్సీ, తన సహచరులు, పంజాబ్ నేషనల్ బ్యాంక్ అధికారులతో కుమ్మక్కై, 2014నుంచి 2017 వరకూ ఆ బ్యాంక్ నుంచి లెటర్స్ ఆఫ్ అండర్, ఫారిన్ లెటర్స్ ఆఫ్ క్రెడిట్ లను మోసపూరితంగా పొందాడు. ఫలితంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ కు రు.6,097 కోట్ల మేరకు నష్టం వాటిల్లిందనే ఆరోపణలు ఉన్నాయి. ఈ నేరంలో అతడి మేనల్లుడు నీరవ్ మోడికి కూడా ప్రమేయం ఉంది. మెహుల్ ఛోక్సీఅరెస్ట్ మోడీ సర్కార్ సాధించిన భారత దౌత్య విజయం అని కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘావాల్ తెలిపారు. ఛోక్సీని అప్పగించాలన్న బెల్జియం నిర్ణయం గొప్పది అని, అయితే అందుకు చాలా సమయం పట్టవచ్చునని మాజీ దౌత్యవేత్త కెపి ఫాబియన్ అభిప్రాయపడ్డారు. ఉదాహరణకు ముంబై టెర్రర్ దాడుల్లో నిందితుడు తవూర్ రాణాను అమెరికా నుంచి రప్పించడానికి 17 సంవత్సరాలు పట్టిందని గుర్తుచేశారు. ఛోక్సీ విషయంలో ఆ విధంగా ఏళ్లు పట్టకుండా త్వరలోనే అప్పగింత జరగవచ్చునని ఆశిస్తున్నట్లు ఫాబియన్ తెలిపారు.బెల్జియంలో ఛోక్సీ అరెస్ట్ ను సవాల్ చేస్తూ అపీల్ చేస్తామని, అలాగే భారతదేశానికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తామని మెహుల్ ఛోక్సీ న్యాయవాది విజయ్ అగర్వాల్ తెలిపారు. కేసు రాజకీయ స్వభావంతో కూడుకుని ఉండడం, భారతదేశంలో ఛోక్సీ ఆరోగ్య పరిస్థితికి సరైన చికిత్స పై ఆందోళనలు అన్న రెండు కారణాలపై తాము అప్పగింతను సవాల్ చేస్తామని ఆయన చెప్పారు.

# గత ప్రభుత్వ హయాంలో టిటిడిలో వ్యవస్థలు భ్రష్టు

(మొదటి పేజి తరువాయి)

అని సంచలన ఆరోపణ చేశారు. గోశాలలో నిర్మాణాల పేరుతో కాంట్రాక్టర్ల నుంచి కమిషన్లు తీసుకున్నారని అన్నారు. గత పాలకమండలి గోశాల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిందని, రెండు సార్లు గోశాలలో అగ్నిప్రమాదాలు జరిగాయని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గోవులు తాగే నీళ్లు నాచు పట్టేసినా పట్టించు కోలేదని ఈవో శ్యామలరావు అన్నారు.నాచు పట్టేసిన నీళ్లను గోవులకు పట్టించారు. పురుగులు పట్టేసి వినియోగించు కోలేని నీళ్లు పట్టిస్తారా విజిలెన్స్ వాళ్లు వెళ్లేందుకు కూడా గతంలో అనుమ తించలేదు. హిందువుల మనోభావాలతో ముడిపడి ఉన్న అంశంపై చాలా జాగ్రత్తగా ఉండాలి కదా.. గోశాల ఆవరణలో చెల్లాచె దురుగా మెడిసిన్స్ పడేశారు. మార్చి 2021 నుంచి మార్చి 2024 వరకు భారీగా అక్రమాలు జరిగాయి. గత ఐదేళ్లలో చనిపోయిన ఆవుల వివరాలు దాచిపెట్టారు. ఆవులు లేని గోశాలకు దాణా పేరుతో నిధులు దుర్వినియోగం చేశారు.గత ప్రభుత్వ హయాంలో తితిదే ఐటీ విభాగంలో ఉన్నతస్థాయి అధికారి నియామకంలో నిబంధనలు గాలికొదిలేశారు. జీఎం స్థాయి అధికారి నియామకా ల్లో అక్రమాలకు పాల్పడ్డారు. ఐటీ విభాగం వైఫల్యంతో భారీగా అక్రమాలు జరిగాయి. ఒక దళారి 50 సార్లు ఆర్జిత సేవల టికెట్ పొందారు. ఆవు నెయ్యి కొనుగోలులో అక్రమాలు చోటు చేసుకు న్నాయి. అన్న ప్రసాదంలో నాణ్యత లోపించింది. స్వామివారికి ఆర్గానిక్ ప్రసాదాల పేరుతో పలు అక్రమాలు చేశారు. రూ.3 కోట్ల విలువైన సరకులకు రూ.25 కోట్లు- చెల్లించారు. జూన్ 2024లో ఈవోగా బాధ్యతలు తీసుకునే ముందు సీఎం చంద్రబాబును కలిశా. తితిదేలో వ్యవస్థలు పాడయ్యాయి.. వాటిని సరిచేయాలని ఆయన చెప్పారు. పది నెలల్లో ఎన్నో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టాం. భక్తుల మనోభావాలకు అనుగుణంగా వసతులు మెరుగుపరిచామని ఈవో శ్యామలరావు తెలిపారు.

# అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకం: జగన్



**అమరావతి** అణగారిన వర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ కృషి చేశారని..సమానత్వం, సాధికార తను అందించారని వైసిపి అధినేత జగన్ తెలిపారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా వైఎస్ జగన్ ఘనంగా నివాళులర్పిం చారు. తమ పాలనలో అంబేద్కర్ ఆశయాలతో ముందడుగు వేశామన్నారు. అణగారిన వర్గాలకు గౌరవం, న్యా యం కోసం ఎప్పుడూ పనిచేస్తామని తెలియజేశారు. అంబేద్కర్ ఆశయాలు భవిషత్ తరాలకు స్ఫూర్తిదాయకమని జగన్ పేర్కొన్నారు.

# అంబేడ్కర్ విదేశీ విద్యా దీవెనకు మళ్లీ వెలుగులు

(మొదటి పేజి తరువాయి)

దళితుల హక్కులు కాపాడాలని ఆదేశాలు ఇచ్చాం. సొంతూరిలోనే బంగారు భవిష్యత్తు ఉందని యువత ప్రస్తుతం భావిస్తున్నారు.

పేదలకు అండగా ఉంటానని అందరికీ హామీ ఇస్తున్నా. ప్రతిష్ఠాత్మక వర్సిటీలు అమరావతికి తరలివస్తున్నాయి. సబ్‌ప్లాన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేస్తాం. రెసిడెన్షియల్ స్కూళ్లలో మెరుగైన భోజనం, నాణ్యమైన విద్యను అందిస్తున్నాం. దళితులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. వారికి 8 లక్షల ఎకరాలను తెదేపా ప్రభుత్వం గతంలో పంపిణీ చేసిందని చంద్రబాబు తెలిపారు.

అంతకుముందు గ్రామంలో అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. అంబేద్కర్ చిత్రపటాల ప్రదర్శనను తిలకించారు. అనంతరం పీ4 కార్యక్రమాల లబ్ధిదారులతో చంద్రబాబు సమావేశమయ్యారు. మార్గదర్శులు, బంగారు కుటుంబం లబ్ధిదారులతో ముఖాముఖి నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో సీఎం మాట్లాడి కష్టసుఖాలు తెలుసుకున్నారు. సమాజంలో ఉన్నత స్థాయికి ఎదిగిన వారు పేదలను ఆదుకోవాలి. విజన్ 2047 ద్వారా స్వర్ణాంధ్రప్రదేశ్ సాధన కోసం కృషి చేస్తున్నాం. ప్రపంచంలో చాలా మంది తెలుగువారు ఉన్నారు. ప్రవాసాంధ్రులు రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలి. మార్గదర్శి, బంగారు కుటు-ంబంలో అందరూ భాగస్వాములు కావాలి. ప్రభుత్వ, ప్రైవేటు భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన కోసం పీ4 తెచ్చాం. ప్రైవేటు- భాగస్వామ్యంతో పేదల జీవితాలు మార్చడం కోసం పనిచేస్తున్నాం. పొన్నెకల్లులో ఇంకా 300 మందికి మరుగుదొడ్లు లేవు, 6 నెలల్లో నిర్మిస్తాం. తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. ఎప్పుడూ చూడని భయంకర రాజకీయాన్ని 2019-24 మధ్య చూశానని సీఎం చంద్రబాబు అన్నారు. చివరకు తాను కూడా బయటకు రాలేని పరిస్థితి కల్పించారని ధ్వజమెత్తారు. జగన్ హెలికాప్టర్‌లో వస్తుంటే కిందనున్న చెట్లను నరికివేశారని గుర్తు చేశారు. ప్రజల అభిమానంతో తెదేపా తరఫున 94శాతం అభ్యర్థులు గెలిచారని, చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమాన్ని అందిస్తున్న ప్రభుత్వం తమదని




చంద్రబాబు తెలిపారు. మీలో రాజధాని ఉత్సాహం కనిపిస్తుంది.. భవిష్యత్తులో మేము ఎక్కడికీ వెళ్లాల్సిన పని లేదన్న సంతోషం మీలో కనిపిస్తుంది అన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉంది.. మనం ఇలా సంతోషంగా ఉన్నామంటే అంబేద్కర్ రాజ్యాంగమే కారణం.. నేను మీకు ఆయుధాలు ఇవ్వలేదు... ఓటు హక్కు ఇచ్చాను అని అంబేద్కర్ అన్నారు.. గత ఐదేళ్లలో ఆనందంగా ఉన్నారా అని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశ్నించారు. ఇక, రాజధానిని స్మశానం అన్నారు.. ఈ రోజు స్వేచ్ఛా వాతావరణంలో మాట్లాడుకుంటున్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. 2019 నుంచి 2024 వరకూ భయంకరమైన వాతావరణం ఉంది.. నా జీవితంలో అలాంటిది ఎప్పుడూ చూడలేదు.. నేనుకూడా బయటకు రాలేని పరిస్థితి ఉండేదన్నారు.. హెలికాప్టర్ లో వస్తే కింద ఉన్న చెట్లను నరికేశారు.. ఎన్నికలలో నిలబెట్టిన వారిలో 94 శాతం మంది గెలిపించారు.. పేదలకు అండగా ఉంటాను, సూపర్ సిక్స్ అమలు చేస్తామని చెప్పాను.. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అందిస్తున్నాం.. కూటమి ప్రభుత్వం పేదలకు అండగా ఉంటు-ందన్నారు. అలాగే, ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం మనది.. ఎన్టీఆర్ కు అంబేద్కర్ అంటే అమితమైన గౌరవం ఉండేదని చంద్రబాబు చెప్పుకొచ్చారు. ఎన్టీఆర్ నేషనల్ ఫ్రంట్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడే అంబేద్కర్ కు భారతరత్న ఇచ్చారు అని సీఎం చంద్రబాబు గుర్తు చేశారు. నేను అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఒక కుటుంబాన్ని కలిశాను.. చిన్న రేకుల ఇంట్లో ఉంటు-న్నారు.. ఒకతను కార్పెంటర్, మరొకరు మెకానిక్ గా పని చేస్తున్నారు.. ఆ ఇంట్లో 10 మంది ఉన్నారు.. క్షేత్రస్థాయిలో చూస్తేనే వాస్తవ పరిస్థితి అర్థమవుతుంది.. అందులో నుంచి పుట్టిన ఆలోచనే పీ-4 కార్యక్రమం అన్నారు. ఇక, ప్రతినెలా మీటింగులు పెట్టాం.. గ్రామంలో ఎక్కడా దళితులపై దాడులు జరగకూడదని ఆదేశించాను.. ఇప్పుడు ఎక్కడా ఎలాంటి ఫిర్యాదులు రావడం లేదు.. భవిష్యత్తులో ఎస్సీల పిల్లలందరూ చదువుకునేలా చూస్తాం.. రత్నలత తండ్రి ఎంత ఆనందంగా ఉన్నారో చూశాం.. కూతురు విదేశంలో ఉద్యోగం చేస్తున్నదుకు సంతోషంగా ఉందన్నారని చంద్రబాబు తెలిపారు.

# పర్యావరణ రక్షణకు మేం పాటు పడుతుంటే... వారు ధ్వంసం చేస్తున్నారు

(మొదటి పేజి తరువాయి)

ఈ సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వంపై కీలక వ్యాఖ్యలు చేశారు. పర్యావరణాన్ని కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. తెలంగాణలో అటవీ సంపదను నాశనం చేస్తున్నారని మండిపడ్డారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌కు కాంగ్రెస్ పార్టీ చేసిన అవమానం మనం ఎప్పటికీ మర్చిపోకూడదని ప్రధాని మోదీ అన్నారు. అంబేద్కర్ జీవించి ఉన్నప్పుడు, ఆ పార్టీ ఆయన్ను పదే పదే అవమానించిందని మండిపడ్డారు. రెండుసార్లు ఎన్నికల్లో ఓడిపోయేలా చేసిందని ఆగ్రహించారు. వ్యవస్థ నుంచి ఆయన్ను దూరంగా ఉంచేందుకు కుట్రలు చేసిందని ధ్వజమెత్తారు. అంబేద్కర్ మరణం తర్వాత, ఆయన జ్ఞాపకాలను తుడిచిపెట్టడానికి ప్రయత్నించారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. బాబాసాహెబ్ సమానత్వం కోసం నిలబడ్డారని, కానీ కాంగ్రెస్ దేశవ్యాప్తంగా ఓటు బ్యాంకు రాజకీయాల వైరస్‌ను వ్యాప్తి చేసిందని ఆరోపించారు. అందుకే వక్ఫ్ సవరణ చట్టం-2025ను వ్యతిరేకిస్తూ మత ఛాందసాన్ని పెంచి పోషిస్తోందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఓబీసీలను రెండో తరగతి పౌరులుగా మార్చారని ప్రధాని మోదీ ఆరోపించారు. రిజర్వేషన్ల ప్రయోజనాలు ఎస్సీ, ఎస్టీ, బీసీల వర్గాలకు చేరాయో లేదో తెలుసుకునే విషయాన్ని సైతం కాంగ్రెస్ ఎప్పుడూ పట్టించుకోలేదని మండిపడ్డారు. అధికారం పొందేందుకు రాజ్యాంగాన్ని ఓ ఆయుధంగా కాంగ్రెస్ మార్చిందని ధ్వజమెత్తారు. ఎమర్జెన్సీ సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి అప్పటి కాంగ్రెస్ ప్రధాని.. రాజ్యాంగ స్ఫూర్తిని చంపేశారని విమర్శించారు. రాజ్యాంగం గురించి హస్తం పార్టీ నేతలు పదేపదే మాట్లాడతారని, కానీ దాన్ని ఎప్పుడూ అమలు చేయలేదని చురకలు అంటించారు. వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ వైఖరిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దుయ్యబట్టారు. ముస్లిం ఛాందసవాదులను బుజ్జగించడం మాత్రమే కాంగ్రెస్‌కు తెలుసునని, కొత్త చట్టాన్ని కాంగ్రెస్ వ్యతిరేకించడమే ఇందుకు నిదర్శనమని అన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ స్వప్రయోజనాల కోసం వక్ఫ్ చట్టంలోని రూల్స్‌ను మార్చేసిందని ఆరోపించారు. ముస్లింలపై అంత ప్రేముంటే పార్టీ అధ్యక్షుడి పదవి ముస్లింలకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. లోక్‌సభ ఎన్నికల్లో 50 శాతం టిక్కెట్లు- వారికే ఇచ్చి, వారు గెలిచి ఉంటే తమ అభిప్రాయాలను వారు వ్యక్తం చేసి ఉండేవారు కాదా అని నిలదీశారు. ఎవరికీ మంచి చేయరాదన్నదే కాంగ్రెస్ ఉద్దేశమని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ చేస్తున్న నిరసనలపై ప్రధాని నరేంద్ర మోదీ మండిపడ్డారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో వక్ఫ్ రూల్స్‌ను తమ స్వార్థానికి మార్చేసిందని ఆరోపించారు. అధికారం కోసం పవిత్రమైన రాజ్యాంగాన్ని ఆయుధంలా వాడుకుంటూ.. ఓటు బ్యాంకు వైరస్‌ను వ్యాప్తి చేసిందని అన్నారు. ముస్లింలకు మద్దతుగా నిరసనలు చేపడుతున్న కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో ఎందుకు వారికి పార్టీలో ఉన్నత స్థానాలను ఇవ్వలేదని ప్రశ్నించారు. ముస్లిం అభ్యర్థులకు 50 శాతం ఎన్నికల టిక్కెట్లను ఎందుకు రిజర్వ్ చేయలేదని నిలదీశారు. రాష్ట్ర అభివృద్ధి ప్రయాణంలో ఈ విమానాశ్రయం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుందని అన్నారు. రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేద్కర్ పాటించిన విధానాలే తమ ప్రభుత్వానికి స్ఫూర్తినిస్తున్నా యన్నారు.



కానీ.. దేశ ప్రజల కోసం ఆయన రూపొందించిన రాజ్యాంగాన్ని కాంగ్రెస్ అధికారం పొందేందుకు ఒక సాధనంగా వాడుకుంటోందని విమర్శించారు. ఇందిరాగాంధీ హయాంలో అత్యవసర పరిస్థితి విధించిన సమయంలో అధికారాన్ని నిలుపుకోవడానికి రాజ్యాంగ స్ఫూర్తిని హత్య చేశారని దుయ్యబట్టారు. రాజ్యాంగ విలువల గురించి ప్రసంగాలు చేసే ప్రతిపక్ష నాయకులు ఎప్పుడూ వాటిని పాటించలేదని అన్నారు. పార్లమెంట్ ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ చట్టం, 2025 ఇటీవల అమల్లోకి వచ్చింది. కాగా కేంద్రం తీసుకొచ్చిన కొత్త వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగ విరుద్ధమని ముస్లిం సంఘాలు ఆరోపిస్తున్నాయి. దీనిపై విపక్ష పార్టీల ఎంపీలు, ముస్లిం సంఘాల ప్రతినిధులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మొత్తం 15 పిటిషన్లు దాఖలు కాగా.. వీటిపై సర్వోన్నత న్యాయస్థానం ఏప్రిల్ 16న విచారణ జరపనుంది. మరోవైపు వక్ఫ్ సవరణల చట్టం పూర్తిగా రాజ్యాంగ విరుద్ధమని, ఇది 14, 25, 26 ఆర్టికల్స్‌ను పూర్తిగా ఉల్లంఘించడమే అవుతుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. పలు రాష్ట్రాల్లో ముస్లింలు దీనికి వ్యతిరేకంగా ఆందోళనలు చేపడుతున్నారు. పశ్చిమబెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన ఆందోళనల్లో ముగ్గురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. పరిస్థితులు అదుపుతప్పడంతో 110 మందికి పైగా ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# భూ వివాదాలకు చెల్లు

(మొదటి పేజి తరువాయి)

చివరకు, భూముల వివాదాలు లేని తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని వివరించారు. తెలంగాణ రికార్డ్ ఆఫ్ రైట్స్- 2025 (భూ భారతి)' చట్టాన్ని సోమవారం సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. "తెలంగాణలో ధరణి పీడకలగా మారింది. తహసీల్దార్‌ను తగులపెట్టే స్థాయికి, ఇబ్రహీంపట్నంలో జంట హత్యలకు కారణమైంది. సిరిసిల్లలో ఒక మహిళ అధికారుల చుట్టూ తిరిగినా.. తహసీల్దార్ స్థాయిలో సమస్య పరిష్కారం కాకపోవడంతో తాళిబొట్టును కార్యాలయానికి వేలాడదీసి.. సమస్యను పరిష్కరించాలని విజప్తి చేసే దాకా వెళ్లింది. కానీ, భూ వివాదాలకు రెవెన్యూ సిబ్బంది మూలమంటూ వారిని దోషులుగా, దొంగలుగా చిత్రీకరించి.. ఆ భూముల చట్టాలను కొద్దిమందికి చుట్టాలుగా మార్చి.. వేలాది ఎకరాలు కొల్లగొట్టారు" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని చెప్పామని, చెప్పినట్లే.. ప్రజల అభిప్రాయాలను సేకరించి.. రైతు సమస్యల శాశ్వత పరిష్కారానికి సరళంగా భూ భారతి చట్టం తీసుకొచ్చామని చెప్పారు.తమ ప్రభుత్వం రెవెన్యూ సిబ్బందిని సంపూర్ణంగా విశ్వసిస్తుందని, వారిని దొంగలు, దోపిడిదారులు, అవినీతిపరులుగా చిత్రీకరించబోదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. వ్యక్తులు తప్పు చేస్తే కఠినంగా ఉంటామని, అంతే తప్ప వ్యవస్థను దోషిగా నిలబెట్టడాన్ని వ్యతిరేకిస్తామని అన్నారు. ఇంత గొప్ప లక్ష్యాన్ని ప్రజలకు చేరవేసే ప్రతినిధులు రెవెన్యూ సిబ్బందేనని, భూ భారతిని అమలు చేసేది వారేనని, ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే వారి ద్వారానే సాధ్యమవుతుందని చెప్పారు. గ్రామాలకు వెళ్లి.. ప్రతిష్ఠకు ఎక్కడ భంగం కలిగిందో.. అక్కడే ప్రక్షాళన చేసి, త ప్పులను కడిగేయాలని పిలుపునిచ్చారు. ప్రజా దర్బార్లు నిర్వహించి రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలన్నారు. రెవెన్యూ సిబ్బంది ఏ గ్రామానికి వెళ్లినా రైతులు భోజనం పెట్టి, గౌరవం ఇచ్చే విధంగా భూముల సమస్యలను పరిష్కరించాలని సూచించారు.మనుషులకు ఆధార్ ఉన్నట్లే.. భూమికి భూధార్ తీసుకొస్తామని సీఎం రేవంత్ చెప్పారు. ప్రతి కమతానికి భూధార్ నంబర్ ఇస్తామని, భూమి సరిహద్దులను పక్కాగా కొలిచి కార్డులు జారీ చేస్తామని ప్రకటించారు. రాబోయే రోజుల్లో కొలతలు వేసి.. హద్దులు నిర్ణయించి.. భవిష్యత్తులో ఏ సమస్యలు రాకుండా చట్టాలను బలోపేతం చేద్దామన్నారు.భూమిపై హక్కులు కోల్పోయిన రైతులకు తిరిగి హక్కు కల్పించే ఉద్దేశంతో భూ భారతి చట్టం తీసుకొచ్చామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సరళంగా.. సామాన్యులకు అర్థమయ్యేలా.. ఎటువంటి మతలబులూ లేకుండా తీసుకొచ్చిన అద్భుత చట్టమిదని చెప్పారు. "భూమితో పెనవేసుకున్న రైతుల జీవితాల్లో అల్లకల్లోలం సృష్టిస్తూ ధరణి చట్టం తెచ్చారు. పదేళ్లపాటు అసెంబ్లీలో చర్చకు వచ్చిన ప్రతి సందర్భంలో ధరణి శాపంగా మారిందని, రైతుల హక్కులను కొద్దిమంది పెత్తందారుల కాళ్ల దగ్గర పెడుతున్నారని చెబితే ఆనాటి పాలకులు పట్టించుకోలేదు. 24 లక్షల ఎకరాలపై హక్కులను కాలరాశారు. ఇందిరమ్మ రాజ్యం రాగానే ధరణిని బంగాళా ఖాతంలో వేస్తామని చెప్పాం.. చెప్పినట్లే చేశాం" అని తెలిపారు."కొత్త రాష్ట్రంలో కొత్త చట్టాలు చేయడం సాధారణం. కానీ, చట్టం చేస్తే అది ప్రజలకు చుట్టంలాగానో.. ఉపయోగకరంగానో ఉండాలి. కానీ, గత పాలకులు వారి స్వార్థం కోసం.. నాలుగు గోడల మధ్య నలుగురు వ్యక్తులు కూర్చుని చట్టం చేశారు. రూల్స్ లేవు. దొరగారికి ఏ ఆలోచన వస్తే.. అదే నిబంధన. వాళ్లు చెప్పినట్లు చేయలేదనే వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేశారు. ధరణి చట్టంతో ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. ఆస్తులు కాపాడుకోలేక.. రికార్డులో పేరు లేదని ప్రజలు పడిన ఆవేదన అంతా కాదు. భూ ఆసాములకు కంటి మీద లేకుండా చేశారు" అని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.



## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా డా. బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలు.

**-భారత రాజ్యాంగ నిర్మాత, అందరికి సమానత్వంను కల్పించిన మహనీయుడు.**

**-జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 12:**



భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని నంద్యాల జిల్లా పోలీసు కార్యాలయం నందు డా. బి.ఆర్. అంబేద్కర్ గారి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, దేశానికి ఎన్నోసేవలు అందించారు. రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించినారు.సమాజంలో కుల, మత, లింగ విచక్షణ నిర్మూలనకు మరియు మహిళల సాధికారత కొరకు ఎంతో కృషి చేసిన మహనీయుడని స్మరించుకోవడం చాలా సంతోషం అని తెలియజేశారు.బడుగు, బలహీన వర్గాలకు ఆరాధ్య దైవం, దేశంలోని అన్ని వర్గాలకు ఆదర్శమూర్తి, ఉన్నతవర్గాల నుండి వివక్ష ఎదుర్కొంటూ, ఎన్ని ఇబ్బందులు వచ్చినా లక్ష్య సాధనలో వెనుకంజ వేయకుండా, ఉన్నత చదువులు చదివి, భారత దేశానికి రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన మహనీయుడు డా. బి.ఆర్ అంబేద్కర్. అలాంటి మహనీయుడి జయంతిని నిర్వహించుకోవడం దేశ పౌరులుగా మనందరి బాధ్యతన్నారు. సమాజంలో అన్ని వర్గాలకు సమానత్వం ఉండాలని,సమాన వేతనాలు ఉండాలని అందరికీ రాజ్యాంగం ద్వారా హక్కులను కల్పించారన్నారు. మహిళలకు ఎక్కడ సమున్నత స్థానం ఉంటే అక్కడ అభివృద్ధి ఉంటుందని భావించి, రాజ్యాంగంలో మహిళలకు సముచిత స్థానంను కల్పించిన విజ్ఞాన వేత్తన్నారు. డా. బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలుతో దేశంలో కుల, మత, లింగ విభేదాలు లేకుండా అందరికీ సమాన హక్కులు, సమాన వేతనాలు, సమానత్వంను కల్పించిన మహనీయుడు , అలాగే యూనిఫామ్ సర్వీసులో ఉన్న మనం అందరం కూడా ఏలాంటి కుల, మత భేదాభిప్రాయాలు లేకుండా కలసి ఉండాలని డా.బిఆర్ అంబేద్కర్ రూపించిన మార్గంలో నడచి సమాజానికి, దేశానికి అవసరమైన సేవలు అందించాలని జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా తెలిపారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ గారి 134వ జయంతి కార్యక్రమం.

**ఆంధ్ర ప్రగతి కోయిలకుంట్ల ఏప్రిల్ 14:**




కోవెలకుంట్ల పట్టణంలోని నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ అంబేద్కర్ విగ్రహం నందు 134 జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం బి ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కమిటీ కన్వీనర్ ఎం సుధాకర్,కో కన్వీనర్లు కరీం భాషా, బి ఓబులేసు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోయిలకుంట్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ మెట్ల సరళ , ఉప సర్పంచ్ జీసి సూర్యనారాయణ రెడ్డి, ఏఎస్ఐ బత్తుల ఓబులేసు, పేరా శ్రీధర్ రెడ్డి , హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వడ్డె సుబ్బరాయుడు, రంగమ్మ ,రాములమ్మ, అన్ని శాఖల అధికారులు పాల్గొనడం జరిగింది.

## అంబేద్కర్ ఓ ఆణిముత్యం.! -ఎంపిడిఒ శివ మల్లేశ్వరప్ప



**ఆంధ్ర ప్రగతి సిరివెళ్ల ఏప్రిల్ 14:** శిరివెళ్ళ మండల పరిధిలో సోమవారం నాడు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశానికి ఒక ఆణిముత్యం లాంటి వారని ఎంపిడిఒ సీ శివ మల్లేశ్వరప్ప అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ పేద ,బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. భారతదేశంలోనే కాకుండా ప్రపంచ దేశాల్లో ఆయనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుఉందని భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని ఎంపిడిఒ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## తరచూ అగ్నిప్రమాదాలు

### ఆందోళనలో స్థానిక ప్రజలు

అనకాపల్లి,ఏప్రిల్14:అనకాపల్లి పరిసరాల్లో తరచూ అగ్నిప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. లోపభూయిష్టమైన పర్యవేక్షణతో అనకాపల్లి జిల్లాలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఫార్మా పరిశ్రమల్లో ప్రమాదాల ఘటనలు మరవక ముందే అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో ఆదివారం బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు సంభవించి ఎనిమిది మంది మృతి చెందడంతో ఒక్కసారిగా జిల్లా ప్రజలు ఉలిక్కిపడ్డారు. 2015లో ఎస్.రాయవరం మండలం గోకులపాడులో ఏడుగురు, 2022లో సబ్బవరం మండలం చిన్నయాతపాలెంలో ముగ్గురు దుర్మరణం చెందారు. బాణసంచా తయారీ కేంద్రాల్లో ప్రమాదాలు చోటు-చేసుకుంటున్నా ప్రమాద నివారణ చర్యలు, నియంత్రణ పద్ధతులు పాటించడం లేదు. బాణసంచా వ్యాపారం లాభసాటిగా ఉండడంతో కొంతమంది తయారీ కేంద్రాలకు అనుమతులు తీసుకుంటు-న్నారు. అయితే. అనుమతుల జారీకి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలను పరిశీలించడంలో అధికార యంత్రాంగం వైఫల్యం కొట్టిచ్చినట్లు-కనబడుతోంది. రెవెన్యూ, కాలుష్య నియంత్రణ మండలి, అగ్నిమాపక శాఖ, విద్యుత్ భద్రత వంటి పలు అంశాలను తరచూ పర్యవేక్షించాల్సి ఉంది. తమకున్న పలుకుబడితో అనుమతులు ఇవ్వడమే తప్ప, దాని నిర్వహణపై అధికారులు కనీస పర్యవేక్షణ చేయడం లేదు. ఫలితంగా ప్రమాదాలు చోటు-చేసుకుంటు-న్నాయి. బాణసంచా తయారీలో పొటాషియం, నైట్రేట్, సల్ఫర్ వంటి పేలుడు లక్షణాలు ఉన్న రసాయనాలను వినియోగిస్తున్నప్పుడు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంది. వెంటిలేషన్ ఉండాలి. రసాయనాల మిశ్రమంలో సరైన శిక్షణ కార్మికులకు ఇవ్వకుండా పనిలో పెట్టు-కోవడం కూడా ప్రమాదాలకు దారి తీస్తోంది. అనకాపల్లి జిల్లాలోని కశింకోట, కొత్తకోట, రాంబిల్లి, యలమంచిలి, నర్సీపట్నం, ఎస్.రాయవరం, సబ్బవరం ప్రాంతాల్లో అనధికారికంగా బాణసంచా కేంద్రాలు నడుస్తున్నాయి. స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులతో ఉన్న సంబంధాలతో వాటి నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి.

## భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**

భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేద్కర్ జాతికి అందించిన సేవలు చిరస్మరణీయమని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా బొమ్మలసత్రం బ్రిడ్జి క్రింద వున్న వారి విగ్రహానికి రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్. అంబేద్కర్ గారు భరత జాతికి ఎనలేని సేవలు అందించారని.... ఆయన చేసిన సేవలు స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు నడుచుకోవాలన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత, సమాజ సంక్షేమవాది, దళితుల హక్కుల కోసం పోరాడిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని మంత్రి అన్నారు. దేశానికి దశ, దిశ ఏర్పాటు చేసిన మహనీయుడు అని అన్నారు. భారత దేశానికి స్వాతంత్రం వచ్చిన తర్వాత పటిష్టమైన రాజ్యాంగాన్ని రూపొందించుకోవడానికి ప్రపంచ దేశాలు తిరిగి అక్కడ అమలు అవుతున్న పరిపాలన అంశాలను తెలుసుకొని పార్లమెంటులో ప్రవేశపెట్టిన ఘనత వారికే చెందుతున్నారు. అదే విధంగా వారి ఆశయాలకు తగ్గట్టుగా రాష్ట్రాన్ని, దేశాన్ని పయనింపజేసేలా కృషి చేయాలన్నారు. చట్టసభల్లో కూడా వెనుకబడిన వర్గాలకు అవకాశాలు కల్పించిన గొప్ప వ్యక్తి డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు.

అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ, కార్యాలయం ఎదుట మొక్కలు నాటే



కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్, జిల్లా కలెక్టర్ రాజకుమారి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా, మున్సిపల్ చైర్మన్ మాబూన్నిసా, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం..!

**-మాజీ ఎమ్మెల్యే శిల్ప రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇస్సాక్ బాష.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**

పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాషా పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణం బొమ్మల సత్రం కూడలిలో ఏర్పాటైన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మా బున్నీ సా, వైఎస్ఆర్సిపి నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, రాష్ట్ర దృశ్యకళల మాజీ డైరెక్టర్ సునీత అమృతరాజ్, వైఎస్ఆర్సిపి కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, ప్రజాసంఘాల నేతలు దళిత సంఘాల నేతలు విద్యార్థి యువజన సంఘాల నేతలు హాజరై ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి డా. అంబేద్కర్ గొప్పతనం వల్ల భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు. దేశం లో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, సమ సమాజ స్థాపనకు, రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన దార్శనికుడన్నారు. ఆయన చూపిన బాటలో మార్గ నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరు పయనిద్దామని పిలుపునిచ్చారు. భావితరాలకు వారు అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. మాజీ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో విజయవాడలో అతిపెద్ద సామాజిక న్యాయ విగ్రహాన్ని నిర్మించి ప్రజలందరికీ ఆయన యొక్క ఔన్నత్యాన్ని గొప్పతనాన్ని చాటి చెప్పారని తెలిపారు. అలాగే కోనసీమ జిల్లాను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జిల్లాగా నామకరణం చేసి ఆయనకు నిజమైన నివాళి అందించారన్నారు. మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి మాటల్లోనే కాక చేతల్లో చూపిన నాయకుడని కొనియాడారు. నంద్యాల పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు ఒక నిర్ణయానికి రావడానికి స్వాగతిస్తున్నామని, నూతన విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర వృశ్చికలల డైరెక్టర్ సునీత అమృతరాజ్, కౌన్సిలర్ మేస చంద్రశేఖర్, మాజీ కౌన్సిలర్ అనిల్ అమృతరాజ్, వైసిపి నాయకులు కారు రవికుమార్, ఆంజనేయులు, రవికుమార్, మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ వైసీపీ నిరసన పిలుపు.

**-మాజీ ఎమ్మెల్యే శిల్పారవిచంద్రకిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్ చైర్పర్సన్.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**



కేంద్రప్రభుత్వం వక్స్ సవరణ బిల్లు ఆమోదించడాన్ని వ్యతిరేకిస్తూ నంద్యాలలో మంగళవారం సాయంత్రం గాంధీ చౌక్ వద్ద వైఎస్సార్సీపీ ఆద్వర్యంలో మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి నాయకత్వంలో ఎమ్మెల్సీ ఇసాక్ బాష, మున్సిపల్చైర్ పర్సన్, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి గృహంలో వక్స్ సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ పలు విషయాలను వెల్లడించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి మాట్లాడుతూ....వక్స్ సవరణ బిల్లుకు ఆమోదం తెలిపిన కూటమి ప్రభుత్వం మైనార్టీలకు తీరని అన్యాయాన్ని చేసిందని, ఇది మంచి ప్రభుత్వం కాదని ముంచే ప్రభుత్వం అని ఎద్దేవా చేశారు. నాడు ముస్లింలకు అండగా నిలుస్తానని నమ్మబలికి ఎన్నికల్లో ఓట్లను దండుకుని నేడు ముస్లింలకు శరాఘాతం అయిన నల్లచట్టాలకు మద్దతు తెలిపి నట్టేట ముంచారని విమర్శించారు. ప్రజాస్వామ్య దేశంలో మతాల మధ్య, కులాల మధ్య చిచ్చుపెట్టి విభజించు పాలించు అన్నరీతిలో రాజీకీయ చేయడం సరికాదన్నారు. లోక్సభలో, రాజ్యసభలో వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా వైఎస్సార్సీపీ ఓటువేసిందని, అయితే కూటమి ప్రభుత్వం చంద్రబాబు వైఎస్సార్పార్టీ నాయకుల పై బురదజల్లే కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. నంద్యాలలో మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఉన్నారని నేడు మైనార్టీలకు అన్యాయం జరిగితే నోరుమెదపకపోగా నిరసన తెలిపేందుకు ప్రభుత్వం నుండి అనుమతులు ఇచ్చేందుకు అడ్డుపడుతున్నారని తెలిపారు. ముస్లిం మనోభావాలను గౌరవించకుండా వ్యహరిస్తున్నారని మంత్రి తీరును తప్పుపట్టారు. మైనార్టీల గొంతుకలను నొక్కడానికి ప్రయత్నిస్తే ఎక్కడా మూగపోవని పెద్ద ఎత్తున్న ఎగసిపడి ఉద్యమిస్తారని హెచ్చరించారు. భారత దేశం లౌకిక దేశమని గుర్తుంచుకోవాలని కోరారు.ఎమ్మెల్సీ ఇసాక్ బాష మాట్లాడుతూ... బీజేపీ ప్రభుత్వం మైనార్టీల హక్కులను కాలరాసిందన్నారు. వక్స్ సవరణ బిల్లుతో నేడు మైనార్టీల హక్కులను, ఆస్తులను కాపాడుకొనే పరిస్థితి కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. వక్స్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయాలని ఉభయ సభలో తమ నేతలకు విప్ జారీ చేశారని గుర్తు చేశారు. విప్ కు కట్టుబడి ఓటు వేశారని తెలిపారు. బీజేపీకి మద్దతు తెలిపిన కూటమి ప్రభుత్వం మైనార్టీలకు ద్రోహం చేశారన్నారు. అపద్దపు బూటకపు మాటలను ప్రజలు నమ్మరన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ మాట్లాడుతూ....వక్స్ సవరణ బిల్లు నల్లచట్టాల వల్ల మైనార్టీలకు తీవ్రంగా అన్యాయం జరిగిందన్నారు. బీజేపీ ప్రభుత్వానికి వత్తాసు పలికిన కూటమి వైఖరిని వ్యతిరేకిస్తున్నామని తెలిపారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం మైనార్టీలకు అండగా ఉందని అన్నారు. వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకంగా చేపట్టనున్న నిరసన కార్యక్రమంలో అందరు పాల్గొని మైనార్టీలకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ బాష, డిస్ట్రిక్ట్ ఇన్టలెక్చువల్ వింగ్ ప్రసిడెంట్ రసూల్ ఆజాద్, మైనార్టీ నాయకులు జీఎం గౌస్ , జిల్లా వైఎస్సార్సీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవనగర్ బాష, జిల్లా జనరల్ సెక్రటరీ సోమశేఖర్రెడ్డి, వైఎస్సార్సీపీ మైనార్టీ నాయకుడు సోహైల్రాణా, కౌన్సిలర్ ఆరిఫ్ నాయక్, మాజీకౌన్సిలర్ జాకీర్ హుసేన్, వైఎస్సార్సీపీ నాయకులు రహంతుల్లా, తదితరులు పాల్గొన్నారు.






# డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఏప్రిల్ 14:** భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తిగా పొంది ఉన్నత లక్ష్యాలు నిర్దేశించుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. సోమవారం డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారితో పాటు, దళిత సంఘాల నాయకులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ డా.బి.ఆర్.అంబేద్కర్ ఆశయాలను యువత స్ఫూర్తి పొంది జీవితంలో ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని సాధించాలన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త డా.బి.ఆర్.అంబేద్కర్ డ్రాఫ్టింగ్ కమిటీ ఛైర్మన్ గా ఉంటూ 2 సంవత్సరాల 11 నెలల 17 రోజుల్లో రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అంతటి పటిష్టమైన రాజ్యాంగాన్ని తయారు చేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. జిల్లా కలెక్టర్ గా తాను ఎంపికైన తర్వాత ఐఎఎస్ శిక్షణ నిమిత్తం ముస్సోరి వెళ్లన సమయంలో అక్కడ లిఖిత పూర్వ రాజ్యాంగ ప్రతిని చూసి చాలా సంతోషం వేసిందన్నారు. సదరు రాజ్యాంగంలో దేశ అభివృద్ధి, సంక్షేమానికి అణుగుణంగా ఎప్పటికపుడు సవరణలు చేసుకోవడం జరుగుతుందన్నారు. డా.బి.ఆర్.అంబేద్కర్ సంఘ సంస్కర్త, రచయితతో పాటు వారు గొప్ప పండితుడన్నారు. ప్రపంచ మేధావని వారి మేధస్సుకు మెచ్చి వారికి భారతరత్న ఇచ్చి వారిని గౌరవించుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత భావితరాలు కూడా వారు అందించిన సంక్షేమ ఫలాలను సరైన రీతిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. చిన్నతనంలో వారు ఎదుర్కొన్న అంటరానితం, కుల వివక్షతను చదువుతో అధిగమించారని, అందుకు విద్యార్థులు కూడా విద్య వారి జీవితంలో ఎంత ప్రముఖ పాత్ర పోషిస్తుందనేది తెలుసుకోవాలని... సరైన విద్య ఉంటే ఎంతటి అవరోధనైనా ఎదుర్కొని నిలబడి ఉన్నత స్థాయిలో నిలబడి నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవడంతో పాటు మరికొంత మందిని ఉన్నతంగా తీర్చిదిద్దే అవకాశం ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ మాసంలో వచ్చే ముగ్గురు మహనీయుల జయంతి వేడుకలను వసతి గృహాల్లోనే నిర్వహించాలని ఆదేశించడం జరిగిందని తదనుగుణంగా వారి ద్వారా విద్యార్థులు స్ఫూర్తి పొందాలన్నారు. ఎకనమిక్స్ లాంటి కష్టమైన సబ్జెక్టులో పిహెచ్డి పొందిన మొట్టమొదట వ్యక్తి డా.బి.ఆర్.అంబేద్కర్ అని తెలిపారు. జిల్లాలో 86 ఎస్సీ, ఎస్టీ, బిసి వసతి గృహాలు ఉన్నాయని విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం మీద నమ్మకంతో వసతి గృహంలో చేర్చడం జరిగిందని అందుకు వసతి గృహ సిబ్బంది కూడా వారికి ఎల్లవేళలా సహాయ సహకారాలు అందించాలన్నారు. విద్యార్థులు కూడా కేవలం మార్కుల కోసమే కాకుండా సబ్జెక్టుపై అవగాహన పెంచుకోవాలని తద్వారా సబ్జెక్ట్ పై పట్టు వచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఫోన్స్, టాబ్స్ మాయలో పడి చదువును నిర్లక్ష్యం చేయకుండా ఖాళీ సమయాల్లో మహనీయులు వ్రాసిన పుస్తకాలను పఠనం చేయాలన్నారు. ఆడపిల్లలు చదువుతో పాటు దేశంలో, రాష్ట్రంలో, జిల్లాలో జరుగుతున్న అంశాలపై అవగాహన కలిగి ఉండడంతో పాటు ముఖ్యంగా ఆత్మరక్షణ కొరకు కరాటే, స్విమ్మింగ్ తదితర ఆటల్లో కూడా రాణించాలన్నారు. ఎక్కువ శాతం గ్రూప్ డిస్కషన్స్ లో పాల్గొనడం వల్ల నాయకత్వ లక్షణాలు ఏర్పడే అవకాశం ఉంటుందన్నారు. అంబేద్కర్ ముఖ్యంగా బోధించు, సమీకరించు, పోరాడు అనే అంశాలను తెలుపడం జరిగిందని ఆ పదాలను మన జీవితంలో అన్వయించుకోవాలన్నారు. జిల్లాలో డా.బి.ఆర్.అంబేద్కర్ గారి విగ్రహం ఏర్పాటు చేయడానికి పట్టణంలో చాలా స్థలాలను పరిశీలించడం జరిగిందని చివరికి అందరీ సమ్మతితో మున్సిపల్ కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

అంతకుముందు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ కళాశాల బాలికల వసతి గృహంలో ఏర్పాటు చేసిన డా.బి.ఆర్.అంబేద్కర్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ రాజకుమారి, దళిత సంఘాల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అనంతరం దళిత సంఘాల నాయకులు బాలస్వామి, బాల నాయక్, జీవన్ రాజ్, డివిఎంసి/సఫాయి కర్మచారి ఛైర్మన్ చెన్నమ్మ సభ్యులు మహేశ్వరి, లక్ష్మి, శ్రీరాములు, దామోదర నాగశేషు, లక్ష్మన్న, జాషువ, దేవదానం, భూషణ్, బెనర్జీ, విద్యార్థిని పూజిత డా.బి.ఆర్.అంబేద్కర్ దేశ అభివృద్ధికి చేసిన కృషిని కొనియాడారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ సంచాలకులు చింతామణి, డిఎఫ్ఓ నాగమునేశ్వరి, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్, డిపిఓ జమీవుల్లా, పరిశ్రమల జిల్లా మేనేజర్ జవహర్ బాబు, కౌన్సిలర్ అనూష తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా డా.బి.ఆర్.అంబేద్కర్ నేపథ్యంతో రూపొందించిన జానపద, ఫోక్ డాన్స్ విద్యార్థినిలు ఇచిన నృత్య ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం ఇటీవలి వెలువడిన ఇంటర్మీడియట్, వొకేషనల్ పరీక్షలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పుస్తకాలను ప్రధానం చేశారు.

# బహుజనుల కోసం అనునిత్యం తపించిన మహానేత.

**-అంబేద్కర్ ఆశయానికి అనుగుణంగా భూమా. -టిడిపి స్టేట్ వారియర్ నేత యు వి సుబ్బయ్య.**



**ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల ఏప్రిల్ 14:** భారతదేశవ్యాప్తంగా సామాజిక ఆర్థిక రాజకీయ రంగాలలో వెనుకబాటుతనాన్ని అనుభవిస్తూ పేదరికంతో మగ్గిన బహుజనుల జీవితాల్లో వెలుగు నింపేందుకు అనునిత్యం బాబాసాహెబ్ భారత రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పరితపించారని తెలుగుదేశం పార్టీ స్టేట్ వారియర్ నేత ఉల్లి వెంకటసుబ్బయ్య మరియు కెసి కెనాల్ టీసీ మెంబర్ కొత్తపేట జక్రియ పేర్కొన్నారు.మండల కేంద్రంలోని పెద్దమ్మమోరి సమీపంలో గల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా ఉల్లి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ.. బహుజన వర్గాల ఆశాజ్యోతి రాజ్యాంగ సృష్టికర్త అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134 వ జయంతి వేడుకలను శిరివెళ్ల మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకోవడం ఒక గర్వకారణం అన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం రాజ్యాంగ ఫలాలను బడుగు బలహీన వర్గాలకు అందించిన ఘనత అల్లగడ్డ నియోజకవర్గంలో ఒక భూమా కుటుంబానికి దక్కుతుందని అన్నారు. ఆ మహనీయుడు కలలు కన్నా ఆశయం కోసం నేటి శాసన సభ్యురాలు భూమా అఖిల ప్రియ మరియు భూమా కుటుంబం నిరంతరం పరితపిస్తూ పేదరిక నిర్మూలన కోసం కృషి చేస్తున్నారని ఉల్లి వెంకటసుబ్బయ్య కొత్తపేట జిక్రియా తెలియజేశారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచన విధానం కొనసాగిస్తా మహనీయుని ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి సంక్షేమం స్వేచ్ఛ సౌభ్రతత్వం అలవర్చుకొని అట్టడుగున ఉన్న ప్రజల అభివృద్ధికై ప్రతి ఒక్కరూ పరితపించాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత సూర రామ, కొత్తపేట బ్రదర్స్ ఫారుక్ ఆరిఫ్ బాషా ఉల్లి గురు ప్రసాద్, అల్లా బకాస్ ఉల్లి రామ గుర్రప్ప చాకలి మద్దిలేటి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజ్యాంగాన్ని బలహీనపర్చేందుకు మతశక్తుల కుట్ర.

**-మైనారిటీలపై బీజేపీ కక్ష సాధింపు చర్యలు..**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:** మతోన్మాద శక్తులనుండి రాజ్యాంగాన్ని రక్షించుకుంటూ బలహీనపరిచేందుకు చేస్తున్న కుట్రలను తిప్పికొడదాం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను 134వ జయంతిని పురస్కరించుకొని సిపిఐ జాతీయ సమితి పిలుపుమేరకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజా రైతు కార్మిక కర్షక వ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు కొమ్ము కాస్తూ దేశాన్ని దోచేస్తున్న బిజెపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా మోడీ హటావ్ దేస్ బచావో నినాదం తో మార్చి 23 భగత్ సింగ్ వర్ధంతి నుండి ఏప్రిల్ 14అంబేద్కర్ జయంతి వరకు ప్రజా ఆందోళనలు నిర్వహిస్తూ పట్టణంలోని సిపిఐ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల లేసి ఘనంగా నివాళులర్పించి సిపిఐ కార్యాలయం నుండి గాంధీచౌక్ వరకు ఎన్డీఏ నరేంద్ర మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద విద్వేషాలను నిరసిస్తూ నినాదాలు. చేస్తూ భారీగా స్కూటర్ ర్యాలీ నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ..దేశం రాజ్యాంగ పునాదులపై నిర్మితమైందని, సమైక్యత, శాంతిని కోరుకునే ప్రజలు బిజెపి, ఆర్ఎస్ఎస్ ఆటలను సాగనివ్వరని దేశంలో విద్వేష వాతావరణం రోజురోజుకు పెరిగిపోతోందని . మతోన్మాదశక్తులు దేశ శాంతి, సమగ్రతలను విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు చేస్తున్నాయని హిందూ ముస్లింల మధ్య చుట్టుపెట్టే విధంగా వక్ఫ్ సవరణచట్టం పేరుతో మైనారిటీల ఆస్తులను కార్పొరేట్ శక్తులకు అప్పచెప్పేందుకు కుట్ర చేస్తున్నారని విమర్శించారు.

రాజ్యాంగం దేశానికి ఆయువుపట్టు . విలువలను, మౌలిక స్వభావాన్ని, స్వరూపాన్ని యధాతథంగా నిలుపుకోవాలని దేశంలోని నియంతలకు హిట్లర్కు పట్టిన గతి పడుతుందని, ఆ రోజులు చాలా దగ్గరలో ఉన్నాయని ప్రస్తుతం దేశంలో మనుషులు కులం, మతం, ప్రాంతం మధ్య అడ్డుగోడలు నిర్మించుకుని అశాంతితో జీవిస్తున్నారని విద్య ,వైద్యం లకు తడిసి మోపెడవుతున్న ఖర్చులు,నిరుద్యోగం, నిత్యావసర అధిక ధరలు వంటి అనేక సమస్యలు వెంటాడుతుంటే నాయకుల మాత్రం మతం చుట్టూ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ముందుకు సాగేందుకు కంకణం కట్టుకోవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ బాబా ఫక్రుద్దీన్ సిపిఐ పట్టణ కార్యదర్శి కె. ప్రసాద్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి జి నాగరాముడు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జి సోమన్న ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు. భూమని శ్రీనివాసులు డి శ్రీనివాసులు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ప్రతాప్ ఇన్సాప్ నాయకులు మా భాష కలాం ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పట్టణ కన్వీనర్ సుశీలమ్మ సిపిఐ నాయకులు హబీబ్ హుస్సేన్ సాల మద్దిలేటి. మద్దయ్య. శంకర్. మా భాష. తదితరులు పాల్గొన్నారు.

# వై.యస్.ఆర్ నగర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**నంద్యాల టౌన్ శివారు లోని 38వ వార్డు వై.యస్.నగర్ నందు ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేత్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా బుడగజంగం రాష్ట్ర అధికార ప్రతినిధి, వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గరాముడు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అంటరానితనం మీద అలుపెరుగని పోరాటం చేసిన మహెూన్నతమూర్తి, న్యాయకోవిదుడు, మన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా.. ఆ మహనీయుని చిత్ర పాటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు.అంతేకాక వార్డు నందు గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆవసియా విద్యాలయం స్టార్ సొసైటీ బుడగజంగం వారి హాస్టల్ నందు బాబా సాహెబ్ అంబేత్కర్ జయంతి సందర్భంగా ఒక్క రోజు భోజనం ఖర్చు నిమిత్తము 5000 రూపాయలు సహాయం చేయడం జరిగింది అన్నాడు.అంతేకాక ఆనాడు అన్న స్వర్గీయ నందమూరి తారకరామారావు బడుగు బలహీన వర్గాల కోసం తెలుగుదేశం పార్టీ స్థాపించడం జరిగింది.ఈనాడు మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు పార్టీ గౌరవాలను నిలపెట్టడం ఎంతో గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు.మన నంద్యాలలో మచ్చలేని నాయకుడు అలుపెరుగని ఆశాజ్యోతి ప్రజల పక్షవాదీ రాష్ట్ర నాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి. ఫరూక్ మాపై మా వార్డుపై ప్రత్యేక దృష్టి ఉంచి వార్డు నందు అభివృద్ధి పనులకు నిరంతరం తోడ్పడుతూ వార్డు ఇంచార్జ్ గా నాకు బాధ్యతలు అప్పగించినందుకు ఆయనకు ఆయన కుమారులు .ఫిరోజ్, ఫయాజ్ కు మా తరుపున మా వార్డు ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,నందము బాబురావు,సురేష్(మేషక్),లాజర్,సిరిశాల జమ్మన్న, వెంకట రమణ, చిన్న రాముడు,పాస్టర్ సురేష్ కుమార్, పాస్టర్ సమూయేలు, కళ్యాణ్,రమణ,గౌస్, దిలీప్ తదితర టిడిపి నాయకులు, దళిత సంగం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వక్ఫ్ చట్ట సవరణపై ఏపీలో భగ్గుమన్న నిరసనలు...

(మొదటీ పేజి తరువాయి)

కడప, నెల్లూరు, విజయనగరం జిల్లాల్లో భారీ ర్యాలీలు, ప్రదర్శనలు నిర్వహించి, బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశాయి.కడప జిల్లా వేంపల్లిలో ముస్లిం జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసి) ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ జరిగింది. స్థానిక మర్కస్ మసీదు నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ఈ ర్యాలీలో పాల్గొన్నవారు, వక్ఫ్ సవరణ బిల్లును 'నల్ల చట్టం'గా పేర్కొంటూ దాన్ని రద్దు చేయాలని, మత సామరస్యాన్ని పరిరక్షించాలని నినాదాలు చేశారు. ఇదే తరహాలో విజయనగరం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ జంక్షన్ వద్ద కూడా ముస్లిం సంఘాల ప్రతినిధులు నల్ల వస్త్రాలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు.నెల్లూరు నగరంలోనూ ఈ బిల్లుకు వ్యతిరేకంగా వేలాది మంది ముస్లింలు షాజీ మంజిల్ నుంచి గాంధీ సర్కిల్ వరకు భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, తమ పూర్వీకులు దానం చేసిన ఆస్తులతో సహా వక్ఫ్ ఆస్తులను అక్రమంగా స్వాధీనం చేసుకుని, వాటిని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందని తీవ్రంగా ఆరోపించారు. వక్ఫ్ బోర్డుల స్వయంప్రతిపత్తిని దెబ్బతీసే ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, కేంద్రం ఈ చట్ట సవరణను పునఃపరిశీలించి, వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు.దేశవ్యాప్తంగా కేరళ, తమిళనాడు, కర్ణాటక, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో వక్ఫ్ సవరణ బిల్లుపై ఇప్పటికే తీవ్ర నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 15 ఏప్రిల్ 2025

## డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆశయాలకు
# ప్రతి ఒక్కరు కృషి చెయ్యాలి
### -సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి.



**ఆంధ్ర ప్రగతి డోన్ ఏప్రిల్ 14:** ఏప్రిల్ 14 న భారత రాజ్యాంగ నిర్మాత శ్రీ డా. బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగాడోన్ పట్టణం లో సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి ఆద్వర్యంలో డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ జయంతి సందర్భంగావారి చిత్ర పటానికి పూలమాల వేసి ఘణంగా నివాళి అర్పించారు వారిని స్మరించుకున్నారు.ఈ సందర్భంగా సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి మాట్లాడుతూమన భారతదేశం లో చాలా మందికి మానవ హక్కుల విలువలు కూడా తెలియదు. మన దేశ ప్రజలకు మన రాజ్యాంగ గ్రంథం పై పూర్తి స్థాయి లో అవగాహణ కలిగించే విధంగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేయించాలని కోరారు. అలాగే ముఖ్యంగా యువతకు మన రాజ్యాంగం పై పూర్తి స్థాయి లో అవగాహణ కల్పించడం వల్ల గ్రంథంలో విషయాలు తెల్సుకోవడం వల్ల తప్పు ఏదో మంచి ఏదో తెలుస్తుందని తప్పులకు ఎలాంటి శిక్షలు ఉంటాయో తెల్సుకోవడం వల్ల యువత మంచి మార్గంలో నడిచే అవకాశం ఉంటుందని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి తెలిపారు. మన రాజ్యంగ గ్రంథంలోని అన్ని విషయాలు తెల్సుకొని దేశాన్ని ముందుకు నడిపించాల్సిన భాద్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు.లిమన దేశ స్వాతంత్ర్య సమరయోధులను,శాస్త్రవేత్తలను ,మహనీయులను, సమాజానికి సేవలు అందించిన ప్రతి ఒక్కరిని స్మరించుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి.మహమ్మద్ రఫి కోరారు.శ్రీ భీంరావ్ రాంజీ అంబేద్కర్ ఏప్రిల్ 14, 1891 జన్మించారు. "బాబాసాహెబ్" అని ప్రసిద్ధి పొందారు. ధర్మశాస్త్రపండితుడు, భారత రాజ్యాంగ నిర్మాత, రాజకీయ నాయకుడు, స్వంతంత్ర భారత తొలి న్యాయ శాఖా మంత్రి, స్వాతంత్ర్యోద్యమ దళిత నాయకుడు. వృత్తి రీత్యా న్యాయవాది.భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ కి నివాళులర్పిస్తూ, ఆ మహనీయునికి ' భారతరత్న ' అవార్డును భారత ప్రభుత్వం యివ్వడం అత్యంత అభినందనీయం.మహామేధావిగా, సంఘసంస్కర్తగా, న్యాయశాస్త్రవేత్తగా, కీర్తిగాంచిన డాక్టర్ భీమారావ్ అంబేద్కర్ 1956 డిసెంబర్ 6 న కన్ను మూశారు. ఇలాంటి మహనీయుల అడుగుజాడల్లో నడవాలని సామాజిక కార్యకర్త డోన్ పి. మహమ్మద్ రఫి కోరారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం.
### -నంద్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:** పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నంద్యాల పిసిసి డెలిగేట్ మెంబర్ దాసరి చింతలయ్య పిలుపునిచ్చారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి పురస్కరించుకొని నంద్యాల పట్టణం ఏర్పాటైన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల కాంగ్రెస్ నేతలు హాజరై ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నంద్యాల పిసిసి డెలిగేట్ మెంబర్ దాసరి చింతలయ్య మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ నిర్మాత పేద, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ సేవలను త్యాగాలను స్మరించుకుంటూ వారి స్ఫూర్తిదాయకమైన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని భావిభారత పౌరులకు, భవిష్యత్ తరాలకు వారు అందించిన త్యాగ ఫలాలను అందజేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచ మేధావి డా. అంబేద్కర్ గొప్పతనం వల్ల భారతదేశం ప్రపంచ దేశాల్లో అగ్రగామి దేశాల సరసన ఒకటిగా నిలిచిందన్నారు. దేశం లో నాడు వివిధ వర్గాలుగా విడిపోయిన పరిస్థితులను చక్కదిద్దేందుకు, సమ సమాజ స్థాపనకు, రాజ్యాంగాన్ని రూపొందించి దేశ ప్రజలను ఒకతాటిపై నిలిపి ముందుకు నడిపించిన మేధావి అన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాలన్నీ కూడా అందరితో సమానమే అని చాటి చెప్పిన దార్శనికుడన్నారు. ఆయన చూపిన బాటలో మార్గ నిర్దేశకత్వంలో ప్రతి ఒక్కరు పయనిద్దామని పిలుపునిచ్చారు. భావితరాలకు వారు అందించిన త్యాగఫలాలను అందించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. నంద్యాల పట్టణంలో డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రజాసంఘాలు, దళిత సంఘాలు, విద్యార్థి, యువజన సంఘాలు ఒక నిర్ణయానికి రావడానికి స్వాగతిస్తున్నామని, నూతన విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ప్రత్యేకంగా నంద్యాల ప్రజలందరికీ అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పీసీసీ డెలి గేట్ మెంబర్ దాసరి చింతలయ్య , జిల్లా ఉపాధ్యక్షులు %ఎం.ఎ% ప్రసాద్,హమద్, ఆనంద్ రావు ,బండి ఆత్మ కూర్ అబ్రహం, టౌన్ ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు ,శంకర్, పుల్లయ్య ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూనెపల్లె, మూలసాగరం లో రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలనివినతి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**
గత 50సంవత్సరాలుగా రైల్వే స్టేషన్ ఎదుట రోడ్డు మార్జిన్లో నిరుపేద కుటుంబాలకు చెందిన 50 మంది చిన్నచిన్న వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారని అదేవిధంగా నంద్యాల జిల్లా కేంద్రం అయినందున నూనెపల్లె మూలసాగరం వద్ద రైల్వే అండర్ పాస్ బ్రిడ్జిని ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని రైల్వే డిఆర్ఎం శ్రీమతి సుదీప్తసేన్ కు సమస్యలతో కూడిన వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్ చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు శ్రీనివాసులు గఫూరు లతోపాటు చిరు వ్యాపారులు 20 మందికి పైగా పాల్గొనడం జరిగింది.అనంతరం సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కే మహమ్మద్ గౌస్, రైల్వే చిరు వ్యాపారస్తుల సంఘం నాయకులు శ్రీనివాసులు మాట్లాడుతూ నేడు రైల్వే స్టేషన్ అభివృద్ధి పేరిట ఖాళీ చేయించడం జరిగింది.స్టేషన్ అభివృద్ధికి చిన్న వ్యాపారాలు చేసుకునే వారు అడ్డు కాదు అన్న విషయాన్ని తెలియజేస్తున్నాము. వారి వల్ల ట్రాఫిక్కు



గానీ, ప్రయాణికులకు గాని ఎలాంటి అవరోధము లేదు. ప్రయాణికులకు వారి వల్ల ఉపయోగం కూడా ఉన్నది. రైల్వే అధికారులు అభివృద్ధిలో భాగంగా కొంత స్థలాన్ని భవిష్యత్తులో కమర్షియల్ ఏరియాగా కేటాయింపు చేశారు. అయితే అక్కడ ఎలాంటి నిర్మాణాలకు ప్రతిపాదన లేవని, పేద చిన్న వ్యాపారులను ఖాళీ చేయించి వారి కుటుంబాల జీవనోపాధిని దెబ్బతీయడం వలన వారి కుటుంబాలు చిన్నాభిన్నం అయ్యాయని, ఈ విషయంలో తమరు జోక్యం కల్పించుకుని, భవిష్యత్తులో వ్యాపార అవసరాలు నిమిత్తం కేటాయించిన స్థలంలో ప్రస్తుతం తాత్కాలిక అనుమతులు ఇచ్చి, శాశ్వత నిర్మాణాలు చేపట్టే వరకు ఈ వెసులు బాటు కల్పించి పేదల జీవనోపాధి కాపాడాలని,లేదా శాశ్వత నిర్మాణాలను వెంటనే చేపట్టి చిన్న వ్యాపారులకు కేటాయిస్తే అద్దెలు చెల్లించుకుంటూ జీవన సాగిస్తారని తెలియజేశారు. అదేవిధంగా నూనెపల్లె,మూలసాగరం దగ్గర రైల్వే గేట్ దాటే సందర్భంలో అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ముఖ్యంగా నూనెపల్లె దగ్గర రైల్వే లైన్ క్రాస్ చేయకుండా అడ్డుగా కమ్మీలతో అడ్డుకట్ట వేయడం ద్వారా వేలాది మంది ప్రజలు నూనె పల్లె నుండి ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తే ఒక కిలోమీటర్ దూరం నడిచి వెళ్లాల్సి వస్తుందని, మూల సాగరం దగ్గర రైల్వే వెళ్లేందుకు గంట సమయం పడుతుంది. అక్కడ ట్రాఫిక్ జామ్ భారీగా ఏర్పడుతుంది కావున ప్రజల ఇబ్బందులను గమనించి వెంటనే రైల్వే అండర్ పాస్ బ్రిడ్జికి తగిన నిధులు కేటాయించి వెంటనే నిర్మాణం చేపట్టి పూర్తి చేయగలరని కోరారు.

# శ్రీమద్రామాయణము ధార్మిక జీవన మార్గదర్శిని.
### -శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ.
### -శ్రీమద్రామాయణ ప్రవచన యజ్ఞాన్ని ప్రారంభించిన రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రిటి.జి.భరత్







**ఆంధ్ర ప్రగతి కర్నూలు ఏప్రిల్ 14:**
యుగయుగాలుగా తరతరాలుగా మానవులందరికీ ఆదర్శవంతమైన జీవన మార్గాన్ని ప్రబోధించే అద్భుత కావ్యం శ్రీమద్రామాయణమని, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామీజీ అన్నారు. కర్నూలు శివారులోని గోదాగోకులం నందు నిర్వహించ బడుతున్న శ్రీమద్రామాయణ మహాయజ్ఞంలో భాగంగా శ్రీమద్రామాయణంలోని విభిన్న అంశములపైన ప్రవచన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. స్వామీజీ రామాయణ ప్రవచన మహాయజ్ఞాన్ని ప్రారంభించి, రామాయణ వైశిష్ట్యాన్ని, రామాయణం ద్వారా మనం అభివృద్ధి పరచుకోవలసిన మానవీయ విలువలను తన అనుగ్రహ భాషణం ద్వారా ప్రబోధించారు. మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతు దేశ కాల ప్రాంతాలకు అతీతంగా సర్వ మానవాళికి ఆదర్శవంతమైన ధర్మ మార్గ ప్రవర్తకునిగా శోభిల్లిన శ్రీరామచంద్రుని జీవితం వర్తమాన సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉన్నదని, ఇంతటి బృహత్తరమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్న గోదాగోకులం నిర్వాహకులను అభినందించారు. కార్యక్రమంలో భాగంగా శ్రీమద్రామాయణము శ్రీరామ మాతృమూర్తులు అనే అంశంపై డాక్టర్ మధుసూధనాచార్యులు ప్రసంగించారు. శ్రీరామచంద్రమూర్తిని లోకానికి అందించిన కౌసల్య, శ్రీరామ సేవలో తరించిన లక్ష్మణమూర్తిని అందించిన సుమిత్ర, వనవాసానికి వెళ్లమని నిర్దేశించి శ్రీరామ వైభవాన్ని లోకానికి చాటి చెప్పిన కైకేయి అనే ముగ్గురు మాతృమూర్తుల వైభవాన్ని వివరించారు. తదనంతరం శ్రీమద్రామాయణము మిత్ర ధర్మము అనే అంశంపై బి. సర్వజ్ఞ మూర్తి ప్రవచించారు. అన్ని ధర్మాల కన్నా స్నేహ ధర్మం చాలా గొప్పదని అలాంటి స్నేహం యొక్క విలువను చాటిచెప్పిన రామాయణం ఎంతో గొప్ప గ్రంథం అని వివరిస్తూ రామాయణంలోని దశరథుడు– రోమపాదుడు, దశరథుడు– జటాయువు, శ్రీరాముడు– గుహుడు, శ్రీరాముడు– సుగ్రీవుడు, శ్రీరాముడు– విభీషణుడు ఇలా విభిన్న వ్యక్తుల మధ్య ఉన్న స్నేహ ధర్మాన్ని వివరిస్తూ వారి స్నేహం సర్వకాలాలకు ఆదర్శనీయమని ఉద్ఘాటించారు. రామాయణ ప్రవచన యజ్ఞసంధానకర్తగా, సమన్వయకర్తగా డాక్టర్ తొగట సురేశ్ బాబు వ్యవహరించారు. వారు రామాయణ వైశిష్ట్యాన్ని రామనామ స్మరణ ప్రభావాన్ని వివరిస్తూ రామాయణం సర్వదా శ్రేయోదాయక మార్గ నిర్దేశకమని వ్యాఖ్యానించారు. సాయంత్రం మాదినేని మధుసూధన్ శ్రీమద్రామాయణం– గురు ధర్మం అనే అంశంపై, హరిబెల్ సీతామహాలక్ష్మి శ్రీమద్రామాయణం – కార్యసాధకుడి లక్షణం అనే అంశంపై, డాక్టర్ కర్ణాటి చంద్రమౌళిని శ్రీమద్రామాయణం – మానవీయ విలువలు అనేఅంశంపై ప్రవచించారు. ఈ కార్యక్రమంలో ప్రయాగ్రాజ్ నుండి రాఘవ ప్రపన్న జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ బృందావన రామానుజ జీయర్ స్వామీజీ, శ్రీశ్రీశ్రీ త్రిదండి శఠగోపముని రామానూజ జీయర్ స్వామీజీ, గోదాగోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, ట్రస్టీ పల్లెర్ల నాగరాజు, గోదాగోకులం సభ్యులు, వికాస తరంగిణి కేంద్ర సమితి అధ్యక్షులు టి. రమేశ్ గుప్త, పాతాలం సుబ్బారావు, కె.వి.సుబ్బారెడ్డి విద్యాసంస్థల అధినేత డాక్టర్ కె.వి.సుబ్బారెడ్డి, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకట రెడ్డి, గోదాపరివారం పెరుమాళ్ళ బాలసుధాకర్, వేముల జనార్ధన్, ఇటిక్యాల పుల్లయ్య, భీమిశెట్టి ప్రకాశ్, లింగం రవి, సురేష్, తలుపుల శ్రీనాథ్, పాలాది వెంకట సుబ్రహ్మణ్యం, చిత్రాల వీరయ్య, వేముల పవన్ కుమార్, అనురాధ, లలిత, సునిత, సరితతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గోమరణాలపై అసత్య ప్రచారం తగదు.
### -కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే కుట్ర.
### -రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**
ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాదిమంది ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా తిరుమల తిరుపతి దేవస్థానంపై భూమన కరుణాకరరెడ్డి తప్పుడు ప్రచారం చేయడం తగదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.
ఈ సందర్భంగా నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. కరుణాకరరెడ్డి మత విద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. 'అదో నల్లరాయి.దాని మీదకు చెప్పు విసిరితే ఏమవుతుందంటూ గతంలో వెంకటేశ్వరస్వామిపై అనేక విమర్శలు చేసిన కరుణాకర్ రెడ్డి మరోసారి దుష్ప్రచారానికి తెరలేపారని చెప్పారు. ప్రజల్లో అలజడి సృష్టించేందుకు, ప్రశాంతతకు భంగం కలిగించేందుకు టీటీడీపై రోజుకో తప్పుడు ప్రచారం చేస్తున్నారని మంత్రి ఫరూక్ అన్నారు. గోశాలలో 100 ఆవులు చనిపోయాయంటూ కరుణాకర్ రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. గోశాలలోని ఆవులు వృద్ధాప్యం, డెలివరీ సమయంలో, వ్యాధులతో నెలకు సగటున 10 ఆవుల వరకు మృత్యువాత పడుతుంటాయని ఇవి గత అయిదేళ్ల గణాంకాలు చూస్తే స్పష్టమవుతుందని వివరించారు. కరుణాకరరెడ్డి ప్రెస్ మీట్ లో చనిపోయినట్లు చూపించిన ఆవుల ఫోటోలు ఇక్కడివి కాదు, ఎక్కడివో అని.. వాటిని అడ్డుపెట్టుకుని టీటీడీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పారు. టీటీడీ గోశాలలో 260 మందికి పైగా



ఉద్యోగులు పనిచేస్తూ గోవుల సంరక్షణను సక్రమంగా చూసుకుంటుంటే టీటీడీ పట్టించుకోవడం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గోశాలలోని 2,668 ఆవులకు జియో ట్యాగ్ చేసి ప్రతిరోజూ పర్యవేక్షించడం జరుగుతుంటే ఆవులకు జియోట్యాగ్ తీసేశారంటూ విష ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గోశాలను గత ప్రభుత్వ హయాంతో పోల్చుకుంటే ఇప్పుడు అధునాతన సదుపాయాలు ఏర్పాటు చేయడంతోపాటు ప్రతిరోజూ శుభ్రపరచడం, బ్లీచింగ్ చేయడం జరుగుతోందని చెప్పారు. సహజ మరణం పొందిన ఆవులకు పోస్టుమార్టం చేయడం ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదని, ఏదైనా ప్రమాదంతోగానీ, అనుమానాస్పదంతో జరిగితే తప్పనిసరిగా పోస్టుమార్టం చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. జనన, మరణాల రిజిష్టరును గోసంరక్షణ శాలలో ప్రతిరోజూ క్రమం తప్పకుండా నమోదు చేస్తున్న విషయం తెలిసికూడా దురుద్దేశపూర్వకంగా రిజిస్టరులో నమోదు చేయడం లేదంటూ వ్యవస్థపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. నేను నాస్తికుడినని స్వయంగా కరుణాకరరెడ్డి ప్రకటించుకున్న విషయం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు. కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్ గా పనిచేసిన సమయంలో ప్లాస్మా టీవీల కుంభకోణం, తాళిబొట్ల కుంభకోణం, టిక్కెట్లు అమ్ముకోవడం, డాలర్లు మాయం చేయడం వంటి దుశ్చర్యలకు పాల్పడలేదా? అని అన్నారు. కోవిడ్ సమయంలో స్వామి వారి ప్రసాదాలను కూడా దారిమళ్లించి అపచారాలకు పాల్పడిన చరిత్ర కరుణాకరరెడ్డిది కాదా? కరుణాకరరెడ్డి కుమార్తె నీహారెడ్డి పెళ్లిని క్రైస్తవ మత ఆచారాలతో చేసిన మాట వాస్తవం కాదా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. కరుణాకరరెడ్డి అవినీతి, అక్రమాలతో టీటీడీ ఖజానాను దారిమళ్ళించి కమిషన్లు కొట్టేశారని, తిరుపతి కొండపై అన్యమత ప్రచారాన్ని ప్రోత్సహించింది, ఏడుకొండలను 5 కొండలుగా మార్చి కుట్ర చేసింది, టీటీడీని కూడా ప్రైవేట్ లిమిటెడ్ గా మార్చే చర్యలకు పాల్పడింది నువ్వు కాదా? అని దుయ్యబట్టారు. చేసిన తప్పుడు పనులకు విధుల దూరం అయిన హరనాథ్ రెడ్డి అనే వ్యక్తి కోసం టీటీడీ పై తప్పుడు ప్రచారాలు చేస్తారా? మత విద్వేషాలు రెచ్చగొడుతున్నందుకు, టీటీడీ ప్రతిష్టకు భంగం కలిగించేలా అసత్య ఆరోపణలు చేస్తున్నందుకు పోలీసులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేద్దాం.

**ఆంధ్ర ప్రగతి పాణ్యం ఏప్రిల్ 14:** భారతరత్న బాబాసాహెబ్ డా. బి ఆర్.అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాజ్యాంగాన్ని కాపాడాలని మోడీ విధానాలకు నిరసనగాఈ రోజు పాణ్యం మండలం పాణ్యం గ్రామం లో ఎస్సీ కాలనీ పెద్దల యూత్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర ఉన్న డా. అంబేద్కర్ విగ్రహం కు తప్పేట్ల, బైక్ లతో తో ర్యాలీగా వెళ్ళి పూలమాలలు అర్పించడం జరిగినది. అనంతరం వనము వెంకటాద్రి,, పెరుగు శివకృష్ణ వారు మాట్లాడుతూ.. భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులపై దాడి చేస్తూ రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేస్తూ ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతూ మతాల మధ్య చిచ్చు పెడుతూ సామాన్య ప్రజానీకంపై అనేక భారాలు మోపుతున్న మోడీ పాలన వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం కలిగించే విధంగా నిరసనగా పాణ్యం లో స్కూటర్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంల నంద్యాల జిల్లా నాయకుడు రాజా అధ్యక్షతన జరిగినది. ఈ సందర్భంగా నెరవాటి గుర్రప్ప, నాగరాజు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రభుత్వం ఏర్పాటు చేసి ఏ వర్గ ప్రజానీకానికి మేలు చేయలేదు కేవలం సిబిఐ ఈడిఐటి లాంటి సంస్థలను అడ్డుపెట్టుకొని ప్రతిపక్ష రాజకీయ నాయకులను బ్లాక్ మెయిల్ చేసి తమ పట్టు నిలుపుకోవడం దళితులపైన దాడి చేయడం హక్కులను కాలరాయడం ప్రభుత్వ దుర్మార్గమైన చర్యలకు పాల్పడడం అలౌకిక వ్యవస్థను నిర్వీర్యం చేయడం విద్యారంగంలో ఆర్ఎస్ఎస్ భావజాలం నేర్పించడం చరిత్రను వక్రీకరించడం లాంటి చర్యలకు పాల్పడుతున్నారు. నెరవాటి నాగరాజు మాట్లాడుతూ ప్రజలపై నిత్యం ధరలు పెంచడం వంటగ్యాస్ పైన ఒకేసారి 50 రూపాయలు పెంచడం వారు సిగ్గుచేటని ఆయన విమర్శించారు. సంస్థలను మోడీ మిత్రులు ఆదాని, అంబాని, లాంటి పెద్ద వారికీ కాంటాక్ట్ లు ప్రాజెక్టు లు అప్పజెప్పడం వలన ఎలాంటి ఉపయోగం లేని న్యాయ వ్యవస్థను ఎన్నికల సంఘాన్ని నిర్వీర్యం చేయడం సిగ్గుచేటు అన్నారు ఆయన.ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం బత్తిని ప్రతాప్ మాట్లాడుతూ అదేవిధంగా ప్రభుత్వ రంగంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని జిఎస్టి బారాల మోపి ఉన్న ఉద్యోగులను తీసేస్తానన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హొదా వెనుకబడిన రాయలసీమకు నిధులు కేటాయించాలని నూతన పరిశ్రమలు ఏర్పాటు ఏమీ లేవని ఆయన పాణ్యం లో ప్రజలకు దగ్గరలో ఉన్న నూలు మిల్లు, స్టీల్ ప్లాంట్, యూవతకు రాజీ లేకుండా అందరికి సమానముగా ఉద్యోగం అవకాశాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో ఎన్.రాజా మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మన బడుగు బలహీన వర్గాల కోసం ఎన్నో పోరాటాలు చేశారని ఆయన ప్రజలకు తెలియజేశారు.అదేవిధంగా ఈ కార్యక్రమంలో కాలనీ యూవత మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు.



# జిల్లాలో పలు చోట్ల చైన్ స్నాచింగ్ పాల్పడిన ముద్దాయిల అరెస్టు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:

ముద్దాయిల వద్ద నుండి 1) సుమారు 40 గ్రాముల(4 తులాల) బరువు గల బంగారు తాళిబొట్ల గొలుసు-01, మరియు 23.00 గ్రాములు బరువు గల బంగారు గొలుసు మరియు హైదారాబాద్ నగరములో దొంగతనము చేసిన హెూండా షైన్ బ్లాక్ కలరు " టీఎస్ 09 జి ఎఫ్ 9479" మోటార్ సైకల్ ను రికవరి చేయడమైనది.నంద్యాల జిల్లా ఎస్, పి అధిరాజ్ సింగ్ రాణాగత కొద్దినెలలుగా నంద్యాల టౌన్ , ఆత్మకూరు పరిదిలో చైన్ స్నాచింగ్ లకు పాల్పడి నంద్యాల జిల్లా, నంద్యాల 1 వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధి కోటవీధి లో సత్యనారాయణ స్వామి గుడి సమీపములో 11.02.2025 వ తేదిన రాత్రి సుమారు 9.20 గంటల కాలమప్పుడు ధోన్ టౌన్ నెహ్రూ నగర్ కు చెందిన మహిళ రేగటి ఆది లక్ష్మి, వయస్సుబీ50సం//లు, భర్త పేరుబీలక్ష్మి శేఖర్ రెడ్డి అను ఆమె జగజ్జనని నగర్ గుడిలో పూజ ముగించుకొని వస్తుండగా, ఆమె మెడలో ఉన్న సుమారు 40 గ్రాముల(4 తులాల) బంగారు తాళిబొట్ల గొలుసును, కర్నూల్ జిల్లా, మద్దికేర గ్రామము మరియు మండలానికి చెందిన ఏ 1.దూదేకుల షాహిద్ వలి, వయస్సుబీ 25



సంవత్సరాలు, తండ్రి పేరుబీ దూదేకులపీర అను అతను మరియు అతనికి వరుసకు తమ్ముడు అయిన కర్నూల్ టౌన్ పందిపాడు కు చెందిన ఏ 2.పింజరి దస్తగిరి, వయస్సు 25 సం//లు, తండ్రి పేరుబీ పింజారి హుస్సేన్ లు చైన్ స్నాచింగ్ చేసి మోటార్ సైకల్ పై పరారీ కావడము జరిగినది. కావున వారిని ఈ దినము అనగా 14 వ తేదీన పై ఇద్దరినీ నంద్యాల టౌన్, ఆర్కె ఫంక్షన్ హాల్ సమీపములో అరెస్ట్ చేసి వారి వద్ద నుండి 1) సుమారు 40 గ్రాముల(4 తులాల) బరువు గల బంగారు తాళిబొట్ల గొలుసు-01, మరియు ఆత్మకూరు టౌన్ ఇందిరా నగర్ లో చైన్ స్నాచింగ్ కేసులో సుమారు 23.00 గ్రాములు బరువు గల బంగారు గొలుసు మరియు హైదారాబాద్ నగరములో దొంగతనము చేసిన హెూండా షైన్ బ్లాక్ కలరు " టి ఎస్ 09 జి ఎఫ్ 9479" మోటార్ సైకల్ ను రికవరి చేయడమైనది. రికవరీ చేయబడిన పై వాటి విలువ సుమారు రూ 2,50,000/- లు ఉంటుంది. వీరిలో ఏ 1.దూదేకుల షాహిద్ వలి పై గతములో హైదరాబాద్ నార్సింగ్ పోలీసు స్టేషన్ పరిధిలో, వెల్దుర్తి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్ స్నాచింగ్ చేయబడి రిమాండ్ కు వెళ్ళి రావడము జరిగినది. ఏ 2.పింజరి దస్తగిరి అను అతను ఆత్మకూరు పోలీసు స్టేషన్, నంద్యాల ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ పరిదిలో తనకు అన్న అయిన షాహిద్ వలి తో కలసి చైన్ స్నాచింగ్ కు పాల్పడటము జరిగినది. ఈ కేసులను ఛేదించిన నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా వారి ఆదేశాల మేరకు నంద్యాల ఏ ఎస్ పి మందా జావళి ఆల్ఫోన్స్ పర్యవేక్షణలో నంద్యాల జిల్లా సిసిఎస్ పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ సురేష్, నంద్యాల ఒకటో పట్టణ ఇన్స్పెక్టర్ జి. సుధాకర్ రెడ్డి, వారి సిబ్బందిని నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ప్రత్యేకముగా అభినందించడమైనది.

# దోపిడీలు, బందిపోటు మరియు దొంగతనము కేసులలో ముద్దాయి అరెస్టు

**-ముద్దాయి వద్ద నుండి 05 తులాల బంగారు 30 తులాల వెండి 12 వేల నగదు స్వాధీనం చేసుకున్న పోలీసులు.**

**-నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ ఏప్రిల్ 14:**

నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు, నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పి కుమారి మంద జావళి ఆల్ఫోన్స్ ఆధ్వర్యంలో పాణ్యం సీఐ వి.కిరణ్ కుమార్ రెడ్డి , సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్ కుమార్ , పాణ్యం ఎస్సై టి .నరేంద్ర కుమార్ రెడ్డి , పాణ్యం పోలీస్ స్టేషన్ సిబ్బంది ఏఎస్ఐ ఆర్ ఎం . బాష, ఎస్ఎండి రఫి, పోలీస్ నాగార్జున, వెంకటేశ్వర్లు, సూర్య, క్రిష్ణ మరియు సీసీఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ చంద్ర శేఖర్, ఇబ్రహీం, యేసుదాసు పోలీస్ గంగారం, కృష్ణయ్య నాయుడు, మద్దిలేటి, వెంకటేశ్వర్లు, నాగరాజు, మాలిక్ బాష మరియు ఇస్మాయిల్ లు 2019 వ సంవత్సరము నుండి ఇప్పటి వరకు నంద్యాల మరియు గుంటూర్ జిల్లాల పోలీసు స్టేషన్ల పరిధిలలో బందిపోటు, దోపిడీలు, మరియు దొంగతనాలకు పాల్పడుతూ పోలీస్ లకు దొరకకుండా తప్పి%శీ%చుకొని తిరుగు తున్న పాణ్యం చెంచు కాలనీకి చెందిన మరియు ప్రస్తుతము పాములపాడు మండలము వేంపెంట గ్రామము, జగన్ కాలనీలో నివాసము ఉంటున్న చెంచు మేకల హనుమంతు ఏ హనుమంతు, వయస్సు 25 సంవత్సరములు అను అతనిని ఈ దినము అనగా 14.04.2025 వ తేది సాయంత్రము 4.30 గంటల సమయములో పాణ్యం మండలము, సుగాలిమెట్ట గ్రామము సమీపంలో గల జంబులమ్మ గుడి ఆర్చి వద్ద అదుపులోకి తీసుకొని






అతని వద్ద నుండి బంగారు మరియు వెండి ఆభరణములను మరియు కొంత నగదును సీజ్ చెయ్యడమైనది. ముద్దాయి మేకల హనుమంతు చెంచు దాసరి అంకన్న, చెంచు సుంకన్న మరియు చెంచు దాసరి హరిచంద్రుడు ఏ హరిచంద్ర ఏ చంద్ర అను వారితో కలిసి జల్సాలకు అలవాటు పడి పాణ్యం మరియు నంద్యాల చుట్టు పక్కల గ్రామములలో రాత్రి సమయములలో పరిధిలలో బందిపోటు, దోపిడీలు మరియు దొంగతనాలకు పాల్పడుతూ వచ్చిన సొమ్మును సమానముగా పంచుకొనేవారు. వీరు గతంలో నంద్యాల జిల్లాలోని పాణ్యం, నంద్యాల తాలూకా, బండిఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిదిలలో సుమారు 21 బందిపోటు, దోపిడి మరియు దొంగతనం కేసులలో మరియు గుంటూరు జిల్లాలో కూడా బందిపోటు మరియు దారి దోపిడిలు చేసినారు, ఇతనితో పాటు గుంటూరు జిల్లాలో బందిపోటు, దారి దోపిడి చేసిన (1) ఆకుల లింగమయ్య, (2) దాసరి ఓబులేసు (3) దాసరి లింగమయ్య (4) ఇండ్ల రమణయ్య లకు మేడికొండనురు పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన నేరములకు యావజ్జీవ శిక్ష పడినది. అదే విదముగా ఈదలపాడు పోలీసు స్టేషన్ పరిధిలో చేసిన రెండు కేసులలో ఒక్కొక్క కేసులో 7 సంవత్సరముల శిక్ష పడింది. ఇతను చాలా రోజుల నుండి కేసులలో ముద్దాయి అయినప్పటికి ఎవరికి దొరకకుండా తప్పించుకొని తిరుగుతు నేరములు చేస్తూ ఉన్నాడు. ఈ సందర్భంగా కర్నూల్ డిఐజి కోయల ప్రవీణ్ కుమార్ , నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా , నంద్యాల ఆదనపు ఎస్పీ యగంధర్ బాబుగారు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి కుమారి మంద జావళి ఆల్ఫోన్స్ నిందితుని అరెస్ట్ లో కీలక పాత్ర పోషి%శీ%చిన పోలీస్ ఆఫీసర్స్ ను మరియు వారి సిబ్బందిని ప్రత్యేకముగా అభినందించడమైనది.





# రమణి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ప్రారంభించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్











**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**

నంద్యాల పట్టణంలోని ఫరూక్ నగర్ దగ్గర దుర్గా హాస్పిటల్ పక్కన నూతనంగా డాక్టర్ గురు ప్రసాద్ ఏర్పాటుచేసిన రమణి మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ ను ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , టిడిపి రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ , ఆర్జీఎం విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ మిద్దె శివరామ్ ముఖ్య అతిథులుగా హాజరై హాస్పటల్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన అంగులతో తక్కువ ధరలతో ఇక్కడ ట్రీట్మెంట్ చేయబడునని . కొన్ని కొన్ని క్రిటికల్ డెంటల్ కేసులకు కర్నూలు , హైదరాబాద్ కు వెళ్లాల్సిన అవసరం లేదని నంద్యాలలోనే ఆ వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో 8 వ వార్డు టిడిపి ఇన్చార్జ్ ఉప్పరి సురేష్ కుమార్, సుబ్బు తదితరులు పాల్గొన్నారు.

# తేళ్ళపురి గ్రామంలో పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్.





**ఆంధ్ర ప్రగతి గోస్పాడు ఫిబ్రవరి 14:** గోస్పాడు మండలం తేళ్ళపురి గ్రామంలో తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన పనులు రోడ్లు, కాలువలు మరియు పలు అభివృద్ధి పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ పరిశీలించడం జరిగింది.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాల వైసిపి పాలనలో రాష్ట్రంలో ఏ అభివృద్ధి పని చేయలేదన్నారు తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన 10 నెలలోనే అనేక అభివృద్ధి పనులు రోడ్లు , కాలువలు , మంచినీటి వసతి , వీధి దీపాలు లాంటి ఎన్నో అభివృద్ధి పనులను చేసిందన్నారు . ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి చొరవతో రాష్ట్ర అభివృద్ధి పథంలో ముందుకు వెళుతుందని దీనికి ప్రజలందరి సహకారం అందించాలన్నారు .. అలాగే నంద్యాలను అభివృద్ధి పదంలో నడిపిస్తామన్నారు .. ప్రజల సమస్యలను పరిష్కరించే ఏకైక పార్టీ టిడిపి పార్టీనే అన్నారు

**-దేవాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలలో పాల్గొన్న మంత్రిఎన్ఎండి ఫరూక్.**

గోస్పాడు మండలం తెలుగుదేశం పార్టీ కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి మనవడు కాటంరెడ్డి సూర్య వెంకట దేవాన్ష్ రెడ్డి మొదటి పుట్టినరోజు వేడుకలలో మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ ఏవి సుబ్బారెడ్డి , టిడిపి స్టేట్ మైనార్టీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ %ಡ% డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ చాబోలు ఇలియాస్ , గోస్పాడు మండల కన్వీనర్ కాటంరెడ్డి తులసీశ్వర్ రెడ్డి, తేళ్ళపురి గ్రామ సర్పంచ్ కాటంరెడ్డి సుధామణి , టిడిపి రాష్ట్ర కార్యదర్శి జిల్లెల్ల శ్రీరాములు, ప్రభుత్వ అధికారులు మరియు గోస్పాడు మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# గోస్పాడు లో జొన్నల కొనుగోలుకేంద్రం ప్రారంభం.

**-రాష్ట్ర మార్క్ ఫెడ్**

**డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి.**



**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**

నంద్యాల నియోజకవర్గం గోస్పాడు మండలం లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్నట్టు రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోస్పాడు రైతు సేవా కేంద్రంలో మంగళవారం మధ్యాహం 12 గంటలకు జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేస్తున్నట్టు తెలిపారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ జొన్నలు కనీస మద్దతు ధర క్వింటాలుకు 3371 రూపాయలు ప్రభుత్వం ఇస్తుందని అన్నారు.గోస్పాడు మండలం లోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బిటిఎఫ్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకలు.




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:**నంద్యాల బహుజన టీచర్స్ ఫెడరేషన్ కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినట్లు జిల్లా అధ్యక్షులు కె సతీష్ కుమార్ తెలిపారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సతీష్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సాధారణ నిరుపేద కుటుంబంలో జన్మించి ఎలాంటి వసతులు లేకున్నా వివక్షతకు లోనవుతూ ప్రపంచ మేధావిగా గుర్తింపు పొంది, అఖండ భారత దేశానికి బలమైన రాజ్యాంగాన్ని అందించి, భారత రత్న అవార్డు అందుకున్న మహా గొప్పవ్యక్తి అని అభివర్ణించారు. ఆ మహనీయుని జీవిత చరిత్రను యువత ఆదర్శంగా తీసుకొని దేశానికి ఉత్తమ పౌరులుగా ఎదగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిటీఎఫ్ నాయకులు జయపాల్, రాజశేఖర్, ఓబయ్య, సంజీవ్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# స్టార్ సొసైటీ ఆధ్వర్యములో అంబేద్కర్ 135వ జన్మదిన వేడుకలు.







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:** నందమూరి నగర్ స్టార్ సొసైటీ ద్వారా నిర్వహించబడుతున్న నేతాజీ సుభాష్ చెంద్రబోస్ ఆవాసియ హాస్టల్ నందు దేశ గతిని మార్చిన మహెూన్నత వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జన్మదినం సందర్భముగా 38వార్డ్ ఇంచార్జి తాటికొండ బుగ్గారాముడు,శిరసాల జంబన్న, డాక్టర్, నందం బాబురావు లు ముఖ్యఅతిథులుగా పాల్గొని వారు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేకు కట్ చేసారు. ఈ సందర్భంగా తాటికొండ బుగ్గారాముడు పిల్లలతో మాట్లాడుతూ సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి, హక్కుల సాధనకు చేసిన కృషి చిరస్మరణీయడు అంబేద్కర్ అని కొనియాడారు. రాజ్యాంగ రచనలో కీలకపాత్ర పోషించారని, ఆయన కృషి కారణంగానే ప్రపంచంలో భారతదేశం బలమైన ప్రజాస్వామ్యం దేశంగా ఆవిర్భవించిందని అన్నారు. అంబేద్కర్ అణగారిన వర్గాలను రాజ్యాధికారంలో భాగస్వామ్యం చేశారన్నారు.న్యాయవాది నందము బాబురావు మాట్లడుతూ అంబేద్కర్ న్యాయవాదిగా, ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘ సంస్కర్తగా పేరొందారన్నారు. స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా అంబేద్కర్ విధులు నిర్వర్తించిన విషయాన్ని బాబురావు గుర్తు చేశారు. అంబేద్కర్ చిన్నతంలోనే అంటరానితనానికి గురయ్యారన్నారు. ఆనాడే ఆయన అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించుకున్నారు.ఏపిఎసిపిసిఆర్ మాజీ రాష్ట్ర సభ్యురాలు ఎరుకల రాజేశ్వరమ్మ మాట్లాడుతూ అంబేద్కర్ 1891ఏప్రిల్ 14జన్మించి, అంటరాని కులాలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా బలపడితేనే వారి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని వాధించిన మహానీయుడు అంబేద్కర్ అని రాజేశ్వరమ్మ తెలిపారు. అంబేద్కర్ ముందు చూపు వల్లే నేడు అణగారిన వర్గాలు గౌరవ ప్రదమైన జీవనం, అంబేద్కర్ జీవితం ఉద్యమాలకు, సాంఘిక సంస్కరణలకు ఊపిరిపోసిందన్నారు. సేవలు, పట్టుదల, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఎంతో ఆదర్శమన్నారు.ఈ కార్యక్రమములోతాటికొండ మహేష్, శిరసాల జమన్న, వెంకటరమణ, చిన్నరాముడు కళ్యాణ్, గౌస్, స్టార్ సొసైటీ, నిర్వాకుడు గడ్డం సుబ్బారాయుడు, హాస్టల్ వార్డెన్ నాగలక్ష్మి, టీచర్స్ లక్ష్మీదేవి, సౌజన్య, యాన్ ఐ పి రాజు సంపత్ కుమార్, దళిత సంఘాల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తి కోసం పోరాడుదాం

## జయంతి సందర్భంగా బాబు, లోకేశ్ నివాళి

అమరావతి,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి: రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నివాళి అర్పించారు. ఎప్పుడూ అప్రమత్తులై, విద్యావంతులై ఆత్మగౌరవంతో, ఆత్మ విశ్వాసంతో ఉన్నప్పుడే ఆ జాతి బాగుపడుతుందని అంబేద్కర్ అన్నారని స్మరించుకున్నారు. ఆ మహాశయుని వాక్కు స్ఫూర్తిగా బడుగు వర్గాల ఆత్మగౌరవాన్ని నిలపడానికి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపడానికి అంకితభావంతో మనందరం కృషిచేద్దామని పిలుపునిచ్చారు. అంబేద్కర్ కలలుగన్న సమసమాజాన్ని సాధించుకుందామని ఉద్ఘాటించారు. భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా , స్వాతంత్రోద్యమ వీరుడిగా... ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేశారని గుర్తుచేసుకున్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహానుభావుని దేశసేవను స్మరించుకుందామని తెలిపారు. దళితాభ్యుదయానికి అందరం పునరంకితమవుదామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పిస్తున్నానని ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ తెలిపారు. భారతీయ సమాజానికి డాక్టర్ అంబేద్కర్ సూచించిన మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమైనదిగా నిలిచిపోతుందని చెప్పారు. భారతదేశం గొప్ప ప్రజాస్వామ్య, గణతంత్ర, లౌకిక రాజ్యంగా వికసించడంలో అంబేద్కర్ కృషి అమోఘమని కొనియాడారు. దేశానికి ఆయన అందించిన సేవలు నిరుపమానమని గుర్తుచేసుకున్నారు. అసమానతలు లేని సమాజం కోసం ఆయన అనునిత్యం పరితపించారని స్మరించుకున్నారు. అంబేద్కర్ స్ఫూర్తితో ప్రజాసంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టు-కుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని ఉద్ఘాటించారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరం కృషి చేద్దామని మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు.

# లౌకిక రాజ్యాంగ పరిరక్షణే – అంబేద్కర్ మార్గం అదే మనందరికీ ఆదర్శం .

## -డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రతిభ అవార్డు గ్రహీత

## -ప్రజా శ్రేయస్సుకై కృషి చేసిన సామాజిక వేత్త ఎం జె ఎఫ్. లయన్. ఎం. జి.వి. రవీంద్రనాథ్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఏప్రిల్ 14:** ప్రపంచ దేశాలకే ఆదర్శమైన మన భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రజా శ్రేయస్సు సమానత్వమే లక్ష్యంగా ఆయన వేసిన అడుగులు చూపిన మార్గం అందరికీ ఆదర్శం ఆ మహనీయుని ఆదేశాలకు తగిన విధంగా అడుగులు వేస్తూ మౌలిక లౌకిక స్వభావాన్ని సంరక్షించడంతో పాటు, సమాజ సంక్షేమానికై కృషి చేస్తున్న మహానుభావులు ఎందరో ఉన్నారు. అలాంటి వారిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జన్మదిన ఏప్రిల్ 14న ఆయన పేరు మీదుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డు అందించి గౌరవించడం అనే మహత్కర కార్యాన్ని ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్( ఎస్ పి ఎల్ టి ఓ) వారి ఆధ్వర్యంలో అసెంబ్లీ హాల్, ఆంధ్ర క్రైస్తవ కళాశాల, గుంటూరు లో 13/4/25 తేదీన అవార్డుల ప్రధానోత్సవాన్ని ఏపీ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తుంది. ఇందులో భాగంగా ప్రజా శ్రేయస్సుకే




విశేష కృషిచేసిన రాయలసీమ నంద్యాల వాస్తవ్యులు బాల అకాడమీ డైరెక్టర్ ఎం జె ఎఫ్ .ఎం.జి.వి.రవీంద్రనాథ్ ఈ అవార్డుకు ఎంపిక కావడం జరిగింది. ప్రతిష్టాత్మకమైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ అవార్డులను కె.ఎస్. లక్ష్మణ్ రావు (మాజీ ఎమ్మెల్సీ గుంటూరు-కృష్ణ) నిర్వహణలో ముఖ్య అతిథులు, మరియు గౌరవ, విశిష్ట అతిథుల సమక్షంలో డాక్టర్. బి.ఆర్. అంబేద్కర్ నేషనల్ ప్రతిభా అవార్డు 2025 ప్రధానం చేయటం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహమ్మద్ నాసిర్ అహ్మద్ ఎమ్మెల్యే (గుంటూరు తూర్పు నియోజకవర్గం), శ్రీమతి గళ్ళ మాధవి ఎమ్మెల్యే (గుంటూరు పశ్చిమ నియోజకవర్గం), తెనాలి శ్రావణ్ కుమార్ ఎమ్మెల్యే (తాటికొండ నియోజకవర్గం) శ్రీ డొక్కా.మాణిక్య వరప్రసాద్ మాజీ ఎమ్మెల్సీ ,వి. కన్నా మాస్టర్ (ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ ఏ ఎ న్ యు) కాటూరి వెంకటేశ్వరరావు (స్టేట్ జాయింట్ ట్రెజర్) ఎ.గఫర్ ఎ.గౌరీ కరస్పాండెంట్ (ఎంజి కాలేజ్ ) తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# చెన్నై గెలిచింది..

## లఖ్‌నవూపై విజయం




వరుస పరాజయాలతో సతమవుతున్న చెన్నై సూపర్ కింగ్స్ ఎట్టకేలకు ఓ విజయం సాధించింది. ప్లే ఆఫ్స్ అవకాశాలను సజీవంగా ఉంచుకుంది. చెన్నై కెప్టెన్ ధోనీ (26 నాటౌట్), శివమ్ దూబె (43 నాటౌట్) కీలక పరుగులు చేసి చెన్నైకు విజయాన్ని అందించారు. వరుస విజయాలతో దూసుకుపోతున్న లఖ్‌నవూ జోరుకు చెన్నై బ్రేకులు వేసింది. లఖ్‌నవూలోని ఏకనా స్టేడియంలో ఈ రోజు (ఏప్రిల్ 14) లఖ్‌నవూ, చెన్నై సూపర్ కింగ్స్ జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో లఖ్‌నవూపై చెన్నై 5 వికెట్ల తేడాతో గెలుపొందింది.

టాస్ గెలిచిన చెన్నై కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. వ్యూహం ప్రకారం బౌలింగ్ చేసిన చెన్నై బౌలర్లు లఖ్‌నవూ హార్డ్ హిట్టర్లను కట్టడి చేశారు. బౌలింగ్‌కు అనుకూలిస్తున్న పిచ్‌పై చెన్నై బౌలర్లు లైన్ అండ్ లెంగ్త్‌కు కట్టుబడి బౌలింగ్ చేశారు. దీంతో లఖ్‌నవూ బ్యాటర్లు పరుగులు చేయడానికి ఇబ్బంది పడ్డారు. అయితే పంత్ (63) అర్ధశతకం సాధించి జట్టుకు ఫైటింగ్ స్కోరు అందించాడు. మిచెల్ మార్ష్ (30) మరోసారి తన ఫామ్‌ను కొనసాగించాడు. ఆయుష్ బదోనీ (22), అబ్దుల్ సమద్ (20) కీలక పరుగులు చేశారు. దీంతో లఖ్‌నవూ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులు చేసింది. నూర్ అహ్మద్, ఖలీల్ అహ్మద్ ఒక్కో వికెట్ తీశారు.



167 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన చెన్నైకు అదిరిపోయే ఆరంభం లభించింది. రచిన్ రవీంద్ర (37), రషీద్ (27) తొలి వికెట్‌కు 50 పరుగులకు పైగా జోడించారు. అయితే ఓపెనర్లు ఇద్దరూ అవుటైన తర్వాత చెన్నై గెలుపుపై అనుమానాలు మొదలయ్యాయి. రాహుల్, రవీంద్ర జడేజా, విజయ్ శంకర్ సింగిల్ డిజిట్ స్కోరుకే వెనుదిరిగారు. అయితే శివమ్ దూబే (43), ఎంఎస్ ధోనీ (26) సమయోచితంగా ఆడుతూ చెన్నైను విజయ తీరాలకు చేర్చారు. లఖ్‌నవూ బౌలర్లలో రవి బిష్ణోయ్ రెండు వికెట్లు తీశాడు. మార్‌క్రమ్, దిగ్వేష్, ఆవేష్ ఖాన్ ఒక్కో వికెట్ తీశారు.

# శ్రీవారిని దర్శించుకున్న పవన్ సతీమణి

## కుమారుడికి ప్రాణాపాయం తప్పడంతో మొక్కులు





తిరుమల,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి: ఏపీ డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ సతీమణి అన్నా లెజినోవా తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. వేకువ జామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు ఆమెకు శ్రీవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఆ తర్వాత అన్నా లెజినోవా అఖిలాండం వద్దకు చేరుకుని కొబ్బరికాయలు కొట్టి మొక్కులు తీర్చుకున్నారు. అంతకుముందు వైకుంఠం క్యూ కాంప్లెక్స్ వద్ద టీటీడీ అధికారులు ఆమెకు స్వాగతం పలికారు. తమ కుమారుడు మార్క్ శంకర్ అగ్ని ప్రమాదానికి గురై స్వల్ప గాయాలతో బయటపడటంతో అన్నా లెజినోవా శ్రీవారి దర్శనానికి వచ్చారు. ఆదివారం సాయంత్రమే ఆమె తిరుమలకు చేరుకున్నారు. స్థానిక గాయత్రీ నిలయంలో ఆమె బస చేశారు. క్షేత్ర సంప్రదాయాన్ని పాటిస్తూ.. తొలుత ఆమె శ్రీభూవరాహస్వామి ఆలయం వద్దకు చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. అనంతరం శ్రీపద్మావతి విచారణ కేంద్రం వద్ద ఉన్న కల్యాణకట్టలో తలనీలాలు సమర్పించారు. అన్యమతస్థురాలు కావడంతో మొదట అతిథిగృహంలో డిక్లరేషన్‌పై సంతకం చేశారు.

# ఆస్పత్రి నిర్మాణానికి లోకేశ్ శంకుస్థాపన

## హామీ నిలబెట్టుకున్నందుకు స్థానికుల హర్షం

మంగళగిరి,ఏప్రిల్14ఆంధ్ర ప్రగతి:మంత్రి నారా లోకేశ్ మరో హామీని నిలబెట్టుకొన్నారు. పాదయాత్రలో చెప్పినట్లుగా మంగళగిరి నియోజకవర్గంలో 100 పడకల ఆసుపత్రికి ఆయన ఆదివారం శంకుస్థాపన చేయడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఒక్కో హామీని నెరవేరుస్తున్నారని మంత్రిని అభినందించారు. చినకాకానిలో ఆయన ఆసుపత్రికి భూమి పూజ చేశారు. ఏడున్నర ఎకరాల్లో ఈ ఆసుపత్రిని నిర్మించ నున్నారు. అందుకోసం రూ. 52 కోట్లు ఖర్చు చేయనున్నారు. దేశంలోనే అత్యున్న స్థాయిలో ఈ ఆసుపత్రి ఉండాని లోకేశ్ ఆకాంక్షించారు. ఏడాదిలోపు ఈ ఆసుపత్రి నిర్మాణం పూర్తి కావాలని ఆయన అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆసుపత్రికి ధీటు-గా ఈ 100 పడకల ఆసుపత్రి ఉంటుందన్నారు.




# ధీరజ్ టీమ్‌కు రజతం

## ఫైనల్లో చైనా చేతిలో ఓటమి

న్యూఢిల్లీ: ఆర్చరీ వరల్డ్‌కప్ స్టేజ్-1లో ధీరజ్ బొమ్మదేవర నేతృత్వంలోని భారత పురుషుల రికర్వ్ జట్టు రజతంతో సరిపెట్టుకొంది. అమెరికాలోని సెంట్రల్ ఫోర్లిడాలో ఆదివారం జరిగిన ఫైనల్లో ధీరజ్, తరుణ్‌దీప్ రాయ్, అతాను దాస్‌లతో కూడిన భారత్ 1-5 పాయింట్ల తేడాతో చైనా టీమ్ చేతిలో పరాజయం పాలైంది. తొలి సెట్ 54-54 పాయింట్లతో సమమైంది. అయితే, రెండో సెట్‌ను 58-55తో చైనా నెగ్గడంతో.. మ్యాచ్‌లో నిలవాలంటే మూడో సెట్‌లో భారత్ తప్పనిసరిగా నెగ్గాల్సిన పరిస్థితి. కానీ, భారత్ 54-55తో ఓడడంతో చైనాకు స్వర్ణం ఖాయమైంది. కాంస్య పతకాన్ని కూడా చైనానే సొంతం చేసుకొంది.

# లూకాస్ మార్టెన్స్ ప్రపంచ రికార్డు




ఒలింపిక్ చాంపియన్ స్విమ్మర్ లూకాస్ మార్టెన్స్ (జర్మనీ) పురుషుల 400 మీ. ఫ్రీస్టయిల్‌లో వరల్డ్ రికార్డు నెలకొల్పాడు. స్విస్ ఓపెన్‌లో భాగంగా శనివారం జరిగిన ఈ విభాగంలో 3:39.96 సెకన్ల టైమింగ్‌తో ప్రథమ స్థానంలో నిలిచాడు. దీంతో 2009లో సహచర జర్మన్ స్విమ్మర్ పాల్ బీడర్‌మన్ నెలకొల్పిన రికార్డును 0.11 సెకన్ల తేడాతో అధిగమించాడు. 23 ఏళ్ల మార్టెన్స్ పారిస్ ఒలింపిక్స్‌లోనూ 400మీ. ఫ్రీస్టయిల్‌లో స్వర్ణం అందుకున్నాడు.



# ఐపీఎల్‌లో రోబో డాగ్

ఐపీఎల్ ప్రత్యక్ష ప్రసారంలో సరికొత్త అనుభూతిని అందించేందుకు బీసీసీఐ కృత్రిమ మేధను అందిపుచ్చుకొంది. ఈ మేరకు రోబో డాగ్‌ను ప్రవేశపెట్టింది. ఇందుకు సంబంధించిన వీడియోను సోషల్ మీడియాలో పోస్టు చేసింది. బ్రాడ్‌కాస్టింగ్ టీమ్‌లో చేరిన రోబో డాగ్‌ను ప్రముఖ కామెంటేటర్ డానీ మారిసన్ పరిచయం చేశాడు. ముంబై, ఢిల్లీ జట్లు సాధన చేస్తున్న సమయంలో ఆటగాళ్లను కొత్త అతిథి పలకరించింది. అక్షర్ పటేల్, హార్దిక్ పాండ్యాకు షేక్ హ్యాండ్ ఇచ్చింది. మారిసన్ వాయిస్ కమాండ్‌లకు తగ్గట్టుగా ఫీట్లు చేసి అలరించింది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక



# గూస్ బంప్స్ తెప్పిస్తున్న నాని 'హిట్-3' ట్రైలర్




నేచురల్ స్టార్ నాని హీరోగా శైలష్ కొలను దర్శకత్వంలో వస్తున్న తాజా మూవీ 'హిట్-3'. హిట్ యూనివర్స్‌లో వస్తున్న మూడో చిత్రం కావడంతో ఈ సినిమా కోసం ప్రేక్షకులు ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఇంతకుముందు వచ్చిన రెండు మూవీలు భారీ విజయాన్ని సొంతం చేసుకోవడమే ఇందుకు కారణం.

ఇక మే 1న 'హిట్-3' ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో చిత్ర బృందం మేకర్స్ ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. అందులో భాగంగా తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు. వరుస హత్యలు... వాటిని పవర్‌ఫుల్ పోలీస్ అధికారి అయిన అర్జున్ సర్కార్ ఎలా ఛేధించాడు అనే కోణంలో ఈ చిత్రం తెరకెక్కిన్నట్లు ట్రైలర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఇందులో నాని చెప్పిన డైలాగ్‌లు థియేటర్లో గూస్ బంప్స్ తెప్పించడం ఖాయంగా కనిపిస్తోంది. మొత్తంగా ట్రైలర్ అదిరిపోయింది. మూవీపై ఉన్న అంచనాలను అమాంతం పెంచేసింది. హిట్ 1, 2తో పోలిస్తే 'హిట్-3' వైల్డ్ గా ఉందనే చెప్పాలి.

ఈ చిత్రంలో నేచురల్ స్టార్ సరసన కేజీఎఫ్ ఫేమ్ శ్రీనిధి శెట్టి కథానాయికగా నటిస్తున్నారు. మిక్కీ జే మేయర్ బాణీలు అందిస్తున్నారు. నాని సొంత నిర్మాణ సంస్థ వాల్‌పోస్టర్ సినిమా, యునానిమస్ ప్రొడక్షన్స్ పై ప్రశాంతి త్రిపురనేని ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.



## లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ 'దండోరా'...

# వేశ్యగా బిందు మాధవి

లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని రూపొందిస్తోన్న తాజా చిత్రం 'దండోరా'. మురళీకాంత్ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ మూవీ శరవేగంగా చిత్రీకరణను జరుపుకుంటోంది. ప్రస్తుతం సినిమా సెకండ్ షెడ్యూల్ చిత్రీకరణ శరవేగంగా సాగుతోంది. 25 రోజుల పాటు కంటిన్యూగా జరగనున్న ఈ షెడ్యూల్‌లో... విలక్షణ పాత్రలతో హీరోయిన్‌గా, నటిగా తనకంటూ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న బిందు మాధవి భాగమయ్యారు. ఇందులో ఆమె వేశ్య పాత్రలో నటిస్తున్నారు. ఎమోషనల్ టచ్‌తో ఉంటూ ఆలోచింప చేసేలా ఆమె పాత్ర ఉంటుంది. ఇప్పటికే ఈ షెడ్యూల్‌లో వెర్సటైల్ యాక్టర్ శివాజీ పాల్గొంటున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు బిందు మాధవి కూడా జాయిన్ కావటం విశేషం. ఫస్ట్ బీట్ వీడియోతో అంచనాలు పెంచుకున్న దండోరా సినిమా సామాజిక స్పృహను కలిగించే అంశంతో తెరకెక్కుతోంది. అగ్ర వర్ణాలకు చెందిన అమ్మాయిలను ప్రేమించి పెళ్లి చేసుకున్నా, అగ్ర వర్ణాలకు ఎదురు తిరిగినా ఎలాంటి దౌర్జన్యకాండలు జరుగుతున్నాయనే అంశాన్ని ఆధారంగా చేసుకుని దండోరా సినిమాను తెరకెక్కిస్తున్నారు. తెలంగాణ గ్రామీణ నేపథ్యంలో మన పురాతన ఆచారాలు, సాంప్రదాయాలను ఆవిష్కరిస్తూనే వ్యంగ్యం, చక్కటి హాస్యం, హృదయాన్ని హత్తుకునే భావోద్వేగాల కలయికగా ఈ సినిమాను ఆవిష్కరిస్తున్నారు. విలక్షణ నటుడు శివాజీతో పాటు నవదీప్, నందు, బిందు మాధవి, రవి కృష్ణ, మణిక, అనూష, రాధ్య తదితరులు ఇతర ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి మార్క్ కె.రాబిన్ సంగీతాన్ని అందిస్తున్నారు. త్వరలోనే ఈ మూవీకి సంబంధించి మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలియజేశారు. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్ పై గతంలో నిర్మించిన కలర్ ఫొటో చిత్రానికి నేషనల్ అవార్డు లభించగా.... బెదురులంక 2012 చిత్రం విశేషంగా ప్రేక్షకాదరణ పొందింది. ఇప్పుడదే ప్రొడక్షన్ హౌస్ నుంచి వస్తున్న 'దండోరా' చిత్రంపైనా భారీగా అంచనాలు నెలకొన్నాయి



# తొందర ఏం లేదు..

## నెటిజన్‌కి నిధి స్వీట్ కౌంటర్

టాలీవుడ్‌లో సవ్యసాచి, మిస్టర్ మజ్ను సినిమాలతో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. తక్కువ సమయంలోనే ఈ అమ్మడికి ఇస్మార్ట్ శంకర్ సినిమాలో నటించే అవకాశం దక్కడంతో పాటు, సూపర్ హిట్ దక్కింది. ఇస్మార్ట్ శంకర్ సూపర్ హిట్ కావడంతో నిధి అగర్వాల్ బిజీ కావడం ఖాయం అని అంతా భావించారు. కానీ ఆ సినిమా తర్వాత ఈ అమ్మడు పెద్దగా సినిమాలు చేయలేదు. కరోనా కారణంగా కాస్త బ్రేక్ వచ్చిందని అనుకున్నా , ఆ తర్వాత కూడా ఈమె ఎక్కువ సినిమాలు చేయలేక పోయింది. అందుకు కారణం ఏంటి అంటూ చాలా మంది ఈమెను ప్రశ్నిస్తూ ఉన్నారు. ఈమధ్య కాలంలో హీరోయిన్స్ వరుస సినిమాలు చేస్తూ వస్తున్నారు.%సోషల్ మీడియాలో అదే విషయంపై కొందరు ఈమెపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. నీ తర్వాత వచ్చిన హీరోయిన్స్ చాలా మంది నీ కంటే ఎక్కువ సినిమాలు చేశారు. కానీ నువ్వు మాత్రం ఇప్పటికీ సినిమాల సంఖ్యను పెంచలేక పోతున్నావు అంటూ విమర్శిస్తున్నారు. ఇటీవల ఒక నెటిజన్ 2021లో వచ్చిన శ్రీలీల ఇప్పటికే దాదాపు 20 సినిమాలు చేసింది. కానీ ఎప్పుడో 2019లో ఇస్మార్ట్ శంకర్‌తో విజయాన్ని సొంతం చేసుకున్న నిధి అగర్వాల్ మాత్రం ఇప్పటి వరకు చేసిన సినిమాలు చాలా తక్కువ అంటూ ఫన్నీ ఈమోజీని షేర్ చేశాడు. దాంతో నిధి అగర్వాల్ స్పందించింది. ఆ ట్వీట్‌కు కౌంటర్ ఇచ్చింది.ఇస్మార్ట్ శంకర్ సినిమా తర్వాత హీరో చేసిన సినిమాలు కూడా ఎక్కువ ఏం లేవు అన్నట్లుగా చెప్పుకొచ్చింది. అంతే కాకుండా నేను 3 తమిళ సినిమాలు చేశాను. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ మూవీ హరి హర వీరమల్లు సినిమాను చేస్తున్నట్లు గా చెప్పుకొచ్చింది. సినిమాల సంఖ్య ఎక్కువ పెంచుకోవడం కంటే ఎక్కువ మంచి సినిమాలు చేయాలని ఉద్దేశంతో తాను ఉన్నట్లుగా చెప్పుకొచ్చింది. నా గురించి ఎక్కువ ఆందోళన అవసరం లేదు. తొందర పడాలని నేను అనుకోవడం లేదు. తొందర పడటం వల్ల ఫలితం తారు మారు అయ్యే అవకాశాలు ఉన్నాయి. కనుక మెల్లగానే ఎక్కువ కాలం సినిమాలు చేయాలని నేను అనుకుంటున్నాను అంటూ చెప్పుకొచ్చింది.ప్రభాస్‌తో రాజాసాబ్ సినిమాలోనూ ఈమె నటిస్తున్న విషయం తెల్సిందే. ప్రస్తుతం చేస్తున్న రెండు సినిమాలు పెద్ద హీరోల సినిమాలు కావడంతో కచ్చితంగా ఈ అమ్మడు ముందు ముందు పెద్ద సినిమాలు మరిన్ని చేయడంతో పాటు, పలువురు పెద్ద హీరోల సినిమాలను చేసే అవకాశాలు ఉన్నాయనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. రెగ్యులర్‌గా అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. కనుక ఈమెకు రాజాసాబ్, హరి హర వీరమల్లు సినిమాలు హిట్ అయితే వరుసగా సినిమాల్లో నటించే అవకాశాలు దక్కవచ్చు. ఆ సమయం కోసం ఈ అమ్మడు వెయిట్ చేస్తోంది. తొందర పడకుండా మెల్లగానే సినిమాలు చేస్తానంటోంది.

## ఆడిషన్ లో అది దొరకడమే గొప్ప!



నటీనటులను ఎవరైనా సరే ఓ సినిమాలోకి తీసుకోవాలంటే వారిని ఆడిషన్ చేయడం కామన్. డైరెక్టర్ రాసుకున్న పాత్రలో సదరు నటీనటులు ఎలా పెర్ఫార్మ్ చేస్తున్నారు? ఆ పాత్ర ఎవరికి అప్పచెప్తే బాగా చేయగలరు అనే విషయాలు ఆడిషన్ చేస్తేనే తెలుస్తోంది. హీరోలు, హీరోయిన్లు, కీలక నటీనటులకు కూడా చాలా సందర్భాల్లో ఆడిషన్ ఉంటుంది. ఎంతోమంది డైరెక్టర్లు ఇప్పటికీ ఆ విధానాన్నే ఫాలో అవుతూ ఉంటారు. స్టార్ హీరోలకు సైతం కొన్నిసార్లు ఆడిషన్స్ తప్పవు. ఆడిషన్ చేయడం వల్ల సదరు యాక్టర్ మీద ముందే డైరెక్టర్ కు ఓ క్లారిటీ వచ్చేస్తుంది. అయితే ఆడిషన్స్ ఇవ్వడమంటే మాటలు కాదు. అక్కడ ఎంతోమంది ఉంటారు. దానికి తోడు కొత్త వాళ్లైతే అక్కడ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఆడిషన్ కు వెళ్లిన కొత్తవారికి అక్కడ కనీస సౌకర్యాలు కూడా ఉండవు. కూర్చోడానికి ఏమీ ఉండదు, తాగడానికి నీళ్లుండవు, ఇలా చాలానే ఇబ్బందులుంటాయి. ఇదిలా ఉంటే సంగీత్ శోభన్ రీసెంట్ గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆడిషన్స్ లో ఉండే ఇబ్బందుల్ని చెప్పాడు. తాను మ్యాడ్ సినిమాలో నటించినప్పుడు బాగా చేశావన్నారని, కానీ మ్యాడ్ స్వేర్ సినిమా తర్వాత తనని సడెన్ గా నెపో కిడ్ అంటున్నారని చెప్పాడు. సడెన్ గా తాను నెపో కిడ్ ఎలా అయ్యానో అర్థం కావడం లేదని, నెపో కిడ్ అయినంత మాత్రాన తానేం ఈజీగా ఇండస్ట్రీలోకి రాలేదని, తాను కూడా అందరిలానే ఆడిషన్స్ ఇచ్చానని, కాకపోతే తన తండ్రి నిర్మాత అవడం వల్ల ఆయన పేరు చెప్తే కుర్చీ వేసి, వాటర్ ఇచ్చేవారని, ఆడిషన్ లో అది దొరకడమే చాలా అదృష్టమని.. ఆడిషన్స్ అలానే జరుగుతాయని సంగీత్ శోభన్ చెప్పుకొచ్చాడు. అలా అని ఎప్పుడూ తన తండ్రి పేరుని వాడుకోలేదని, తండ్రి పేరు వాడుకున్నా చివరికి టాలెంట్ ఉంటేనే కదా అనుకుని ఎప్పుడూ ఆయన పేరుని ఉపయోగించుకోలేదని చెప్పాడు సంగీత్. తన తండ్రి నుంచి సినిమా వచ్చింది ఎప్పుడో 2006లో. కానీ ఇప్పుడు తాను హీరో గా మారితే నెపోటిజం ఎలా అవుతుందో తనకు అర్థం కావడం లేదని, ఇండస్ట్రీలోకి వచ్చినప్పుడు తన అన్నయ్య సంతోష్ శోభన్ కూడా ఎన్నో ఇబ్బందులు పడ్డాడని, అన్నతో పోలిస్తే తన కష్టం కాస్త తక్కువేనని సంగీత్ తెలిపాడు.

# హీరోయిన్ తాప్సీ గొప్ప మనసు..

## పేదలకు ప్రత్యేక సాయం



హీరోయిన్ తాప్సీ పన్ను గొప్ప మనసు చాటుకున్నారు. వేసవి కాలం కావడంతో ఎండలకు అల్లాడిపోతున్న ముంబయి మురికివాడల్లోని పేదలకు ఫ్యాన్లు, కూలర్లు ఉచితంగా అందజేశారు. హేమకుంట్ అనే ఫౌండేషన్ ఆధ్వర్యంలో తన భర్త మథియాస్ బోతో కలిసి ఆమె పేదల ఇళ్లకు వెళ్లి మరీ వాటిని పంపిణీ చేశారు. ఉష్ణోగ్రతలు 40 డిగ్రీల సెల్సియస్ దాటడంతో తక్కువ ఆదాయం, మురికివాడ ప్రాంతాలలో నివసించే కుటుంబాలకు ఉపశమనం కల్పించే లక్ష్యంతో తాప్సీ ఈ చొరవ తీసుకున్నారు. శీతలీకరణ ఉపకరణాలు అందజేసి అక్కడి నివాసితులకు ఎండ తాపం నుంచి ఉపశమనం కల్పించారు.ఈ వితరణ కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో నెటిజన్లు తాప్సీపై ప్రశంసలు కురిపిస్తున్నారు. అందమైన నటి మాత్రమే కాదు అందమైన మనసున్న మనిషి అంటూ కొనియాడుతున్నారు.ఈ సందర్భంగా తాప్సీ మాట్లాడుతూ... "మనం ఫ్యాన్ లేదా కూలర్ వంటి ప్రాథమిక సౌకర్యాలను తేలికగా తీసుకుంటాం. కానీ, చాలా మందికి ముఖ్యంగా ఈ భరించలేని వేడిలో ఉన్న వారికి చిన్న గాలి కూడా ఒక వరంలా అనిపిస్తుంది. ఈ చొరవలో భాగం కావడం నన్ను చాలా కదిలించింది. ఇది ఇవ్వడం గురించి మాత్రమే కాదు – ఇది ప్రజలతో నిలబడటం, వారి బాధను అర్థం చేసుకోవడం. మనకు తోచిన సాయం చేసి దానిని తగ్గించడం" అని ఆమె చెప్పుకొచ్చారు.

హేమకుంట్ ఫౌండేషన్ డైరెక్టర్ హర్తీరత్ సింగ్ మాట్లాడుతూ... "ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలు దాటినప్పుడు, గాలి లేదా నీడ లేని మురికివాడ ప్రాంతాలలో ఉండటం దాదాపు అసాధ్యం అవుతుంది. రోజు గడపడానికి ఫ్యాన్ లేదా కూలర్ లేకుండా ప్రజలు మౌనంగా బాధపడుతున్నారు. అదే మమ్మల్ని ఈ వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రేరేపించింది. ఇది ఇక్కడి వారికి కొంత ఓదార్పు, కొంత ఉపశమనం కలిగిస్తుంది. ఇది మానవత్వాన్ని చాటి చెబుతుంది" అని అన్నారు.

# వంద కోట్ల క్లబ్‌లో 'గుడ్ బ్యాడ్ అగ్లీ'



తమిళ స్టార్ హీరో అజిత్ కుమార్ కథానాయకుడిగా నటించిన 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్రం బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబడుతోంది. ఈ నెల 10న విడుదలైన ఈ సినిమా, మొదటి నాలుగు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా రూ. 100 కోట్ల (గ్రాస్) సాధించినట్టు సమాచారం. అధిక్ రవిచంద్రన్ దర్శకత్వం వహించిన ఈ యాక్షన్ కామెడీ థ్రిల్లర్ అజిత్ కుమార్ కెరీర్‌లో 63వ చిత్రం.ఈ చిత్రంలో అజిత్ మూడు విభిన్న పాత్రలలో (గుడ్, బ్యాడ్, అగ్లీ) నటించారు. తమిళనాడులో ఈ చిత్రం మంచి ఓపెనింగ్స్ రాబట్టింది. మొదటి రోజు 2,400 ప్రదర్శనలతో విడుదలై రూ. 28.5 కోట్ల వసూళ్లు సాధించింది. ఈ ఏడాది విడుదలైన తమిళ చిత్రాల్లో అత్యధిక ఓపెనింగ్ డే కలెక్షన్స్ సాధించిన చిత్రంగా రికార్డులకెక్కింది.

ఇందులోని యాక్షన్ సన్నివేశాలను అంతర్జాతీయ స్టంట్ నిపుణుల పర్యవేక్షణలో చిత్రీకరించినట్టు చిత్ర యూనిట్ తెలిపింది. త్రిష కథానాయికగా, అర్జున్ దాస్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. చిత్రం డిజిటల్ ప్రసార హక్కులను నెట్‌ఫ్లిక్స్ సంస్థ రూ. 95 కోట్లకు కొనుగోలు చేసింది. మే నుంచి ఈ సినిమా నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అయ్యే అవకాశం ఉంది. సుమారు రూ. 270-300 కోట్ల బడ్జెట్‌తో నిర్మించారు. ప్రస్తుత వసూళ్ల సరళి కొనసాగితే 2025లో విజయవంతమైన చిత్రాలలో ఒకటిగా నిలిచే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.